

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 244

బుధవారం 9-12-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ విషయంలో రాష్ట్రప్రభుత్వం పొరపాటు : ముఖ్యమంత్రి హామీ

ఆంధ్రకు అన్యాయం తొలగాలంటే దీనిఏర్పాటు అత్యావసరమని స్పష్టీకరణ

శాసనసభలో ఫ్యాక్టరీ సమస్యపై చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 8 :

"మొదటి మూడు పంచవర్షప్రణాళికలలోను పరిశ్రమలపై కేంద్రరంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెట్టినది చాలా స్వల్పం. ఈ విషయంలో ఆంధ్రకు చాలా అన్యాయం జరిగిందనేది నిస్సందేహం. అందువల్ల విశాఖపట్నంలో నాల్గవ ప్రణాళికాకాలంలోనైనా, ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం పూనుకుంటేనేతప్ప, లోగడ జరిగిన అన్యాయం కొంతవరకైనా తీరదు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం, ఎలాంటి తాత్సారంలేకుండా, శక్తివంచనలేకుండా గట్టిగా కృషిచేస్తుందని హామీ ఇస్తున్నాను," అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో హామీ యిచ్చారు.

నేడు శాసనసభలో విశాఖ ఉక్కు కర్మాగార సమస్యపై దాదాపు రెండు గంటలు చర్చ జరిగింది. అన్ని పక్షాలకు చెందిన సభ్యులు, యీ సమస్యపై వికాలిప్రియాన్ని వెల్లడించినందుకు ద్వారా ప్రభుత్వానికి శక్తి, బలము యిచ్చినందుకు, ముఖ్యమంత్రి తన కృతజ్ఞతను తెలిపారు. ఈ విషయంలో జరుగుతున్న విలంబనంవల్ల రాష్ట్రప్రభుత్వం, ఎంతో ఆందోళన వ్యక్తపరుస్తున్నదని గూడా ఆయన అన్నారు. ప్రభుత్వము, శాసనసభ్యులు, ప్రజలు అందరూ విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ముక్తకంఠంతో కోరుతున్నారనీ, యీ కోరిక సఫలమవుతుందనే విశ్వాసం తమకు ఉన్నదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించినప్పుడు సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

చర్చ మొదట్లో అర్ధగంట మాత్రం జరగాలని నిర్ణయించబడింది. కాని చివరకు రెండుగంటలు చర్చ జరిగిందనీ, అయితే ఈ చర్చ చాలా ఉపయోగకరమైనదిగా కనబడుతుందనీ తమకు చాలా సంతోషంగా ఉన్నదనీ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.

చర్చకు సమాధానం చెప్పుతూ ముఖ్యమంత్రి నేటి 'ఆంధ్రపత్రిక'లో కేంద్రప్రభుత్వ ప్రతినిధి ఒకరు విశాఖలో ఉక్కుకర్మాగార స్థాపనకు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్రప్రభుత్వం అందచేయలేదన్న వాదనను నిశితంగా ఖండించారు. ఇందు ఏషయమై అవసరమైన భోగట్టా యావత్తు రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపిందనీ, కేంద్రమంత్రులే ఈ విషయాన్ని అంగీకరించారనీ చెప్పుతూ, ముఖ్యమంత్రి అప్పటి కేంద్ర ఉక్కుమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తమకు వ్రాసిన జాబులోనుండి తత్సంబంధమైన విషయాలను ఉల్లేఖించారు.

"ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన ముడిపదార్థాలు, తదితరమైన హంగులు, ఆవకాశాలు అన్నీ విశాఖపట్నంవద్ద పుష్కలంగా ఉన్నాయి. విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా విషయంలోను, ఫ్యాక్టరీకి కావలసిన స్థల సేకరణ విషయంలోను, అవసరమైన అన్ని సదుపాయాలను అందజేయుటానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. ఏ దృక్కోణంనుంచి చూచినా, ఏ ప్రాతిపదిక ననుసరించి పరిశీలించినా, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పటం మినహా మరొక గత్యంతరంలేదు." అని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యిలా అన్నారు: "ఆంధ్ర ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి అంతవరకూ విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలనేది అతి ముఖ్యమైన సమస్య. అందువల్ల ఈ సమస్యపై సభ్యులందరూ అత్యంత ఆందోళన వెలిబుచ్చారంటే ఆశ్చర్యంలేదు. ఖర్చు అవుతోందన్నారు. మంత్రుల ఇళ్ళ మరమ్మతులకు రు 10 వేలు ఖర్చు చేయడం నక్రమం గాదని అన్నారు.

శ్రీ యం. ఆనందం స్వర్ణకారులకువ్యక్తిగతముగా అప్పులు ఇవ్వడంకన్న లఘుపరిశ్రమల ద్వారా వారికి వృత్తి కల్పించడము మంచిదన్నారు.

బ్రిటన్‌లో భారత ప్రధానికి అవజ్ఞ

డా॥ లోహియా విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 7 : గతవారంలో భారత ప్రధానమంత్రి లండన్ చేరుకున్నపుడు ఆయనకు బ్రిటిష్ ప్రభుత్వం స్వీకరించినవద్దతిని పోషలిస్టువాయకుడు డా. రామ్ మనోహర్ లోహియా విమర్శించారు.

పత్రికలవారితో మాట్లాడుతూ డా. లోహియా ఇట్లా అన్నారు: భారతప్రధానికి బ్రిటిష్ ప్రధాని స్వాగతం ఇవ్వలేదు. మన ప్రధానికి స్వాగతం ఇవ్వవచ్చిన బ్రిటిష్‌మంత్రి రావలసివున్న వేళకన్నా కొంత ఆలస్యంగా వచ్చారు. బ్రిటిష్‌ప్రధాని ఇవ్వటకు వచ్చివచ్చాడు, ఆయన్ను స్వీకరించడానికి పోయే మన సాంస్కృతిక వ్యవహారాలమంత్రిగూడా ఇట్లాగే ఆలస్యం చేయగలరనే నేను ఆశిస్తున్నాను."

బ్రిటిష్‌ప్రధాని శ్రీ విల్సన్ భారత్‌కు పిబ్రవరిలో రావస్యనమకుంటున్నారు.

ధాంట్ ఆరోగ్యం

ఐక్యరాజ్య సమితి డిసెంబరు 8: సమితి కార్యదర్శి శ్రీ ధాంట్ బుధవారం నాడు అస్వస్థతనుంచి విడుదల అవుతారు.

ఆ రాజ్యాల బ్రిటిష్ ఇన్ వార్తాసంస్థలు విశ్రాంతి తీసుకోవలసి, తన మామూలు కార్యక్రమాలలో నేలు పెట్టరు. ఇప్పుడు శ్రీ ధాంట్ ఆరోగ్యం కొంతవరకు బాగుపడిందని సమితి అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

అనుబంధ పద్దులపై వరిపత్ చర్చ

అనవసరం ఖర్చు ఒక్కటీలేదని ఆర్థికమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 8 :

ప్రభుత్వము పెట్టిన ఖర్చులలో ఏఒక్కటీగూడా సిగ్గుపడవలసిన అంశములేదని అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి చెప్పారు.

రు 15,27,92,200 లతో ఆదనపు పద్దులపై నిన్నరాత్రి శాసనసభలో చర్చ జరిగింది.

ప్రత్యేకమంజూరులవలన ఉపయోగము ఎవ్వడికీ మాసోల్లోగాని తెలియదనీ ధరలను అదుపులో వుంచడానికి ఖరితోడ్పడుతుందని ఆయనచెప్పారు. "మత్స్య పరిశ్రమ, కోళ్ళపరిశ్రమల పై ఖర్చు వృధాగాదు. వీరిద్వారా అనుబంధ ఆదాయం అనేదానికి ఆధారమైన అన్ని సదుపాయాలను అందజేయుటానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. ఏ దృక్కోణంనుంచి చూచినా, ఏ ప్రాతిపదిక ననుసరించి పరిశీలించినా, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పటం మినహా మరొక గత్యంతరంలేదు." అని ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యిలా అన్నారు: "ఆంధ్ర ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి అంతవరకూ విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలనేది అతి ముఖ్యమైన సమస్య. అందువల్ల ఈ సమస్యపై సభ్యులందరూ అత్యంత ఆందోళన వెలిబుచ్చారంటే ఆశ్చర్యంలేదు.

వ్యయప్రయాసలు తగ్గుతాయి

ఆ రాజ్యాల బ్రిటిష్ ఇన్ వార్తాసంస్థలు విశ్రాంతి తీసుకోవలసి, తన మామూలు కార్యక్రమాలలో నేలు పెట్టరు. ఇప్పుడు శ్రీ ధాంట్ ఆరోగ్యం కొంతవరకు బాగుపడిందని సమితి అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఖర్చు అవుతోందన్నారు. మంత్రుల ఇళ్ళ మరమ్మతులకు రు 10 వేలు ఖర్చు చేయడం నక్రమం గాదని అన్నారు.

శ్రీ యం. ఆనందం స్వర్ణకారులకువ్యక్తిగతముగా అప్పులు ఇవ్వడంకన్న లఘుపరిశ్రమల ద్వారా వారికి వృత్తి కల్పించడము మంచిదన్నారు.

చక్కెరబోర్డు

న్యూఢిల్లీ, డిసెంబరు 8 : పంచదార మార్కెటింగు బోర్డును ఏర్పరచే విషయమై ప్రభుత్వం పునరాలోచన చేస్తున్నదని ఆహార వ్యవసాయమంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడులోక్‌సభలో తెలిపారు.

పంచదార పంపిణీకై ఈ బోర్డును ఏర్పరచాలని సంకల్పించివున్నారు. ఇటువంటి పని చేయటానికి ప్రభుత్వ వ్యాపారసంస్థ వుండగా మళ్ళీ ఈ బోర్డు ఎందుకని శ్రీ యశ్‌పాల్ సింగ్ అడిగారు.



సమితి సర్వప్రతినిధిసభ కొత్త అధ్యక్షుడుగా ఈ నెల 1 వ తేదీన ఎన్నికయిన ఘనా ప్రతినిధి అలెక్స్-క్వాయినన్ సాకీతో అమెరికా రాయబారి శ్రీ స్టీవెన్సన్ కరచాలనం చేస్తున్నప్పటి చిత్రం -యు. పి. ఐ.]

పాక్ చే అమెరికా ఆయుధాల ప్రయోగం

రాజ్యసభ ఆందోళన : వాషింగ్టన్ దృష్టికి తెచ్చినట్లు లక్ష్మీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 8 :

గత సెప్టెంబరు 22 తేదీ సంఘటనలో పాకిస్తాన్ భారత్‌పై ప్రయోగించిన అమెరికా ఆయుధాల విషయం అమెరికా దృష్టికి తెచ్చామనీ, వారి అభిప్రాయానికై ఎదురు చూస్తున్నామనీ, విదేశ వ్యవహారాల సహాయమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

పలువురు సభ్యులు పాకిస్తాన్ అమెరికా ఆయుధాలను ప్రయోగించినందుకు తమ ఆందోళన వెల్లడిస్తూ ఇది అమెరికా మనకు ఇచ్చివున్న హామీలకు విరుద్ధంకాదా? అని ప్రశ్నించారు. శ్రీమతి మీనన్ శ్రీ అర్జున్ అరోరాకు సమాధానమిస్తూ పాకిస్తాన్‌కు సప్లయి చేసిన ఆయుధాలను భారత్‌పై వాడడం జరగదన్న పెక్కు అమెరికన్ హామీల గురించి ఆ ప్రభుత్వానికి తిరిగి గుర్తుచేశామని చెప్పారు. అయితే వాషింగ్టన్‌లోని భారత రాయబారి ఈ విషయం నోటిమాటగా ప్రస్తావించినదీ లేక లిఖితపూర్వకమయిన నిరసనగా తెలియజేసినదీ శ్రీమతి మీనన్ వివరించలేదు.

రక్షణమంత్రి శ్రీచవన్ (శ్రీ ఎ. డి. మణి) ప్రశ్నకు జవాబిస్తూ ఇటీవల ఆయుధ సహాయం గురించిన సంప్రతింపుల సందర్భంలో కూడా అమెరికా ఈ హామీని తిరిగి ఇచ్చివున్నదని వెల్లడించారు. పాకిస్తాన్ ఈ ఆయుధాలను మనపై ప్రయోగిస్తున్నట్లయితే మనం అమెరికాను ఈ విషయమై అడగవచ్చు. ఏ షరతులపై పాకిస్తాన్‌కు ఆయుధాలను ఇస్తున్నారో మనం పరిశీలించే ప్రయత్నం చేయలేదు. ఆ సహాయాన్ని మనపై పాకిస్తాన్ ప్రయోగించదనే మనం గట్టిగా తెలుసుకోవలసి వున్నది. అ హామీ ఇవ్వనే ఇచ్చారు."

"తూర్పు పాకిస్తాన్ సరిహద్దు సంఘటనలోను, కాశ్మీరు యుద్ధవిరమణ శ్రేణివద్ద సంఘటనలలోను వుంటున్న పాక్ సైన్యాలకు పోలీసులకు అమెరికా ఆయుధాలులేవా? వాటిని భారత్‌పై ప్రయోగించడంలేదా?" అని శ్రీ భూపేశ్ గుప్త అడిగారు. శ్రీమతి మీనన్ జవాబిస్తూ సెప్టెంబరు 23 కు మునుపు ఎన్నడూ అమెరికా ఆయుధాలు మనకు చిక్కలేదని అవి చిక్కగానే ఆ సంగతిని మన రాయబారి ద్వారా ఆ ప్రభుత్వానికి తెలిపామని చెప్పారు. శ్రీ గుప్త మాట్లాడుతూ ఆయుధాలను తన ఇష్టంవచ్చినట్లు వాడుకునే హక్కు తమకు కలదని అయూబ్ ఖాన్ అన్నట్లు వెలువడిన వార్త ప్రస్తావించి భారత్‌కు ఆయుధసహాయం ఇస్తున్నప్పుడు విధించిన షరతువంటిదే పాకిస్తాన్‌కు కూడా వర్తిస్తుందని అమెరికాచే ఒక ప్రకటన చేయించడానికి దౌత్యస్థాయిలో ప్రయత్నాలు చేస్తారా? అని ప్రశ్నించారు.

లక్ష్మీ మీనన్ : గౌరవసభ్యునికి అమెరికా పట్ల గల ద్వేషభావం సువిదితమే.

గుప్త : నేను దీనికి నిరసన తెలుపుతున్నాను.

జకీర్‌హుస్సేన్ : తప్పుచేయలేదని మీరంటున్నారా?

గుప్త : అమెరికాపట్ల ఈ వైఖరి వుండకపోవడం దేశభక్తికి నిదర్శనం కాబోదు. పైగా మన మేధావంతులే అసమాన పరిచయాన్నివుతుంది. ఆయుధాలను మనపై ప్రయోగిస్తున్నారు. అమెరికా మనలను మోసపోయేట్లు చేసింది.

అర్జున్ అరోరా ప్రశ్నకు శ్రీమతి మీనన్ జవాబిస్తూ అమెరికాలో మన రాయబారి ఈ విషయమై నివేదిక ఏమయినా ఇచ్చారో లేదో తెలుసుకుంటామన్నారు.

వేరుజాతులమధ్య శృంగార సంబంధం

అమెరికా సుప్రీంకోర్టు తీర్పు

వాషింగ్టన్, డిసెంబరు 8 : వేరు జాతుల వారి మధ్య శృంగార సంబంధం పనికిరాదంటూ ఫ్లారిడా రాష్ట్రం అమలుజరిపిన నిషేధశాసనం రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

ఒక నీగ్రో, ఒక శ్వేతజాతివ్యక్తి రాత్రివేళలో ఒకేగదిలో గడపరాదన్న నిషేధం వ్యక్తి స్వాతంత్ర్యానికి ప్రతిబంధకం అవుతున్నదనీ, బాధకం అవుతున్నదనీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బైరన్ ఆర్. వైట్ తమ తీర్పులో పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: ఇప్పుడు ఈ నిషేధం ఒక నీగ్రో, ఒక శ్వేతజాతివ్యక్తి కలిసి అయిన మిథునానికిమాత్రమే అనువర్తిస్తున్నది. తదితరమైన మిథునాలకు ఇది వర్తించడంలేదు. అందువల్ల ఇది అమెరికా రాజ్యాంగం 17 సవరణ ప్రకారం నమకూర్చబడిన సమాన రక్షణ ఏర్పాటుకు, హక్కుకు ఇది వ్యతిరేకంగా వుంది. అందువల్లకూడా ఇది రాజ్యాంగవిరుద్ధం అవుతున్నది."

శ్రీ డేనియల్ మెక్‌లాఘ్లిన్ అనే నీగ్రోకు, శ్రీమతి కోనీహాఫ్స్ అనే శ్వేతజాతిస్త్రీకి అక్రమసంబంధంవున్నట్లు తేల్చి 1962 లో ఫ్లారిడారాష్ట్రంలోని ఒక న్యాయస్థానం వారికి 30 రోజుల కారావాసం, 150 డాలర్ల జరిమానా విధించింది. దానిపై సుప్రీంకోర్టుకు వారు అప్పీలు చేసుకున్నారు. అప్పీలులో తీర్పు ఈవిధంగావుంది. సుప్రీంకోర్టు ఎక్కువ ఈ తీర్పు ఇచ్చింది.

అమెరికా బ్రిటన్‌ల బాధ్యత: కింగ్ విమర్శ

లండన్ డిశంబరు 8: దక్షిణ ఆఫ్రికాపై ఆర్థిక ఆంక్షలను బలపరచవలసిందిగా అమెరికా బ్రిటిష్ ప్రభుత్వాలకు, వ్యాపార వర్గాలకు రివరెండ్ మార్టిన్ లూథర్‌కింగ్ విన్న విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కట జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, దక్షిణ ఆఫ్రికాలో నియంతృత్వం ప్రబలడానికి అమెరికా బ్రిటన్‌లు కారణమనీ, అందుకు బాధ్యత వారిదేనని రివరెండ్ కింగ్ ఉద్ఘాటించారు.

నిరాయుధీకరణకు రష్యా ఏకాదశసూత్ర పథకం

సమితిసభలో శ్రీ గ్రోమికో వివరణ : చైనా అధినాయకసభ ప్రతిపాదనకు మద్దతు

ఐక్యరాజ్యసమితి, డిశంబరు 8 : భారత విదేశాంగమంత్రి ఇక్కడివున్న ఆఫ్రికా రాజ్యాల విదేశాంగమంత్రులను అందరిని కలుసుకొని వారితో కాంగో సమస్యను గురించి చర్చలు సాగిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఇంతవరకు సర్దార్ స్వరణ్ సింగ్ జాంబియా ప్రధాని శ్రీ కెన్నెత్ కౌండాను, కెన్యా విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ మురుంబీతోను, నైజీరియా విదేశాంగమంత్రి శ్రీ జాజీవ భూకూతోను, టాంజీనియా విదేశాంగమంత్రి శ్రీ ఆస్కార్ కాంబోనాతోను మంతనాలు జరిపారు.

కాంగో సమస్యపై ఆఫ్రికా రాజ్యాలలో ఏకీభావం కుదరక, సతమత పరిస్థితివుండటం జరుగుతోంది. ముఖ్యంగా ఇటీవల స్టాన్లీవిల్‌లో బెల్జియం సేనలుదిగిన ఉదంతం అనంతరం ఈపరిస్థితి మరీ విషమించింది. కొన్ని ఆఫ్రికారాజ్యాలు బెల్జియం — అమెరికాలు కలిసిసాగించిన ఆ చర్యలను ఖండించాయి. కాని కొన్నిరాజ్యాలు ఖండించడం లేదు. స్వతంత్ర రాజ్యంగా ఇతరుల సహాయాన్ని అర్థించే అధికారము, హక్కు కాంగోకు వున్నాయంటున్నారు. ముఖ్యంగా నైజీరియా వైఖరి ఈ విధంగావుంది.

పోలీ కెన్యా, అరబ్ రిపబ్లిక్, సూడాన్, అల్జీరియా, గినీ: మనాలు పోంబేను బరోపా వారి ఏజంటుగాను, బెల్జియన్‌ల బంటుగాను భావిస్తున్నారు. బెల్జియం ప్రమేయాన్ని ఖండిస్తున్నారు.

స్టాన్లీవిల్‌లో జరిగినవని జేనకారుణ్యాదృష్ట్యా జరగలేదని, స్టాన్లీవిల్ విప్లవకారులనమ్ అణచడంకోసం పోంబేకు సహాయపడటంకోసం జరిగిందని కెన్యా విదేశాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ మురుంబీ నిన్న సమితి సర్వప్రతినిధి సభలో ఉద్ఘాటించారు.

ఇంతకుముందు ఆఫ్రికారాజ్యాలు దీర్ఘంగా చర్చించి, కాంగో వ్యవహారంపై భద్రతామండలి సమావేశాన్ని అర్థించారు. ఇది జరిగి వారం రోజులైనా, ఇంతవరకు మండలి సమావేశం కాలేదు. అందుకు ముహూర్తం కూడా నిర్ణయంకాలేదు. మండలిలో చర్చను కూడా కొన్ని ఆఫ్రికారాజ్యాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ చర్చవల్ల ఆఫ్రికారాజ్యాలలో నలుగుతున్న తగాదాలు బయటపడటంతప్ప ప్రయోజనం ఏమీ వుండదని వీరు అంటున్నారు. అందువల్ల ఈ సమస్యను ఇక్కడగాక, ఆఫ్రికా రాజ్యాల సంస్థలో చర్చించడం మంచిదన్న ప్రతిపాదనలు వచ్చినట్లుగూడా తెలుస్తున్నది.

ఈ లోగా స్టాన్లీవిల్ విప్లవకారుల శత్రు సామభూతి కలవారు వారికి ఆయుధాలు సరఫరా చేస్తున్నారు. అల్జీరియ, ఘనా, అల్జీరిపబ్లిక్‌లు ఇట్లా ఆయుధాలు అందజేస్తున్నట్లు తెలియవస్తున్నది. ఇందులో కొంత రష్యా ప్రమేయంగూడా వున్నట్లు భావించబడుతున్నది.

ఈ పరిస్థితిలో ఈ వ్యవహారాన్ని భద్రతామండలిలో పెడతానని శ్రీ పోంబే ఇప్పుడు జెబితిస్తున్నారు.

కాంగోనుంచి విదేశీ సైన్యాన్ని వెళ్ళిపోవాలని, రాజకీయమైన రాజీద్వారా ఈ సమస్య పరిష్కారం కాగలదని, సైనిక తత్వాల వల్ల లాభంలేదనీ, ఆఫ్రికారాజ్యాల వ్యవస్థ ద్వారా ఈ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించడం యోగ్యంగా వుంటుందనీ, విదేశ రాజ్యాలు ఇందులో నిదోషకక్షాన్ని వహిస్తూవుంటే ఈ సమస్య జటిలం అవుతుందని భారతదేశం భావిస్తున్నది

నిరాటంకముగాను
ఆశ్చర్యకరముగాను వ్రాయుటకు
ఫిలర్
ఫౌంటెన్ పెన్ సిరాలు
ఇండస్ట్రియల్ రిసెర్చ్ కార్పొరేషన్,
మద్రాసు-11

ఔషధములు

రిజిష్టరు ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీరపాయసంలో (ఫిర్) 19-12-64 పౌర్ణమి నాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము వడికం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager, Sri Mahatma Sidh Baba Sewa Ashram, P.O.Chitrakot. U.P.

శింగనమల పంచాయితీ సమితి

చిట్ టెండరు నోటీసు

R. C. 2594/644. D/27-11-64

అనంతపురం జిల్లా పరిషత్తులో రిజిస్టరుకాబడిన కంట్రాక్టరులనుండి సీలువేసిన టెండర్లు యీ క్రింద కనుపరచిన పనులకుగాను శింగనమల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు గారివే తేది 14-12-64 సా॥ 4 గంటలవరకు తీసుకొనబడి దేరోజు సా॥ 4-30 గంటలకు టెండర్లు లేక వారి ఎజెంట్లనమక్షమున తెరువబడును. టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు వేళలలో తేది 8-12-1964 నుండి తేది 11-12-1964 మ॥ 3 (మూడు) గంటలవరకు అమ్మబడును. సదరు టెండరు ఫారములు ఖరీదు ఎట్టిపరిస్థితులలోను వాపసు యివ్వబడదు. టెండరు తీసుకొనుటకు నిర్ణయించిన తేది ప్రత్యేకమైన సెలవుదినముగా పరిగణింపబడిన యెడల ఆతవాత ఆఫీసు పనిచేయుదినమునందు పై కనుపరచిన వేళలందు తీసుకొనబడి తెరువబడును. ఏ కారణములేవో ఒకటిగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారికి అధికారమున్నది. ధరావతు సొమ్మును సమితి విధులకు రెజిస్టరీలో జమకట్టి రుజువు చలానుకాని శింగనమల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుపేరిట ఎండార్సుచేయబడిన నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లుగాని టెండర్లకు జతపరచవలెను. చెక్కులు, బ్యాంకు డ్రఫ్టులు అంగీకరింపబడవు. సేల్సుటాక్సును సబ్ రెజిస్టరీలో XXII-A Sales Tax అను పద్దుకు జమకట్టి చలాను జతపరచవలెను. ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు టెండరుకు సరిగా జతపరచవలయును. ధరలు అంకెలు, అక్షరములతోనూ కనుపరచవలయును. చలానాలుగాని, సేవింగ్సు సర్టిఫికెట్లుగాని ప్రతి టెండరుకు వేర్వేరుగా జతపరచవలయును.

క్ర. నెం.	పని పేరు	టెండరు ఫారముల ఖరీదు సేల్సుటాక్సు	ప్రథమ ధరావతు సొమ్ము	పని ముగింపు చేయవలసిన కాలము	కంట్రాక్టు పద్ధతి
1	2	3	4	5	6
I.	శింగనమల నలకం చెరువు రస్తాలో రోడ్డు డాములు రిపేరు చేయుట	రు.	రు.		
1.	మైలు 0/6 లో	5-00/0-10	50-00	6 నెలలు	కె-2
2.	మైలు 1/2 లో	5-00/0-10	50-00	6 నెలలు	కె-2
3.	మైలు 1/8 లో	5-00/0-10	50-00	6 నెలలు	కె-2
4.	మైలు 2/2 లో	5-00/0-10	42-50	6 నెలలు	కె-2
5.	మైలు 2/4 లో	5-00/0-10	68-75	6 నెలలు	కె-2
6.	మైలు 3/1 లో	5-00/0-10	77-50	6 నెలలు	కె-2
7.	మైలు 4/4 లో	5-00/0-10	80-00	6 నెలలు	కె-2
8.	మైలు 4/7 లో	5-00/0-10	163-75	6 నెలలు	ఎల్.ఎస్.
II.	శింగనమల నలకం చెరువు రస్తాలో మోరీలను రిపేరుచేయుట				
1.	మైలు 0/6 లో	5-00/0-10	30-00	6 నెలలు	కె-2
2.	మైలు 0/8 లో	5-00/0-10	30-00	6 నెలలు	కె-2
3.	మైలు 1/1 లో	5-00/0-10	40-00	6 నెలలు	కె-2
4.	మైలు 1/5 లో	5-00/0-10	40-00	6 నెలలు	కె-2
5.	మైలు 2/1 లో	5-00/0-10	40-00	6 నెలలు	కె-2
III.	శింగనమల సమితి సిబ్బంది నివాస గృహముల చుట్టు కాంపౌండు గోడ కట్టుట	5-00/0-10	120/-	6 నెలలు	ఎల్. ఎస్.

(సం) ఎం. అనంతనారాయణ శాస్త్రి,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్, శింగనమల.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. గుంటూరు డివిజన్, గుంటూరు-1 వారిచే, వారి ఆఫీసునకు 15-12-64తేది మధ్యాహ్నం 3 గంటలలోగా చేరునట్లు సీలువేయబడిన టెండర్లు వేర్వేరు కవర్లలో కోరబడుచున్నవి. టెండర్లను అదేరోజు మ॥ 3-30 గం॥లకు తెరువబడును. ఆ సమయమునకు టెండరుదార్లెందరు హాజరు కావలయునని కోరబడుచున్నారు.

క్ర. నెం.	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు
1.	కర్నూలు జిల్లా, కర్నూలులోని కంకరచేయబడిన బస్ డిపోయందు 1½" మందమున బిటుమెనియస్ కాంక్రీటును వేయుట.	రు. 810-00
2.	కర్నూలు జిల్లా, ఆదోనిలోని కంకర చేయబడిన బస్ డిపోయందు 1½" మందమున బిటుమెనియస్ కాంక్రీటు వేయుట.	890-00
3	కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరులో కంకరచేయబడిన బస్ డిపోయందు 1½" మందమున బిటుమెనియస్ కాంక్రీటు వేయుట.	660-00
4.	కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డలో కంకర చేయబడిన బస్ డిపోయందు 1½" మందమున బిటుమెనియస్ కాంక్రీటు వేయుట.	385-00
5.	కర్నూలు జిల్లా, ఆత్మకూరులో కంకర చేయబడిన బస్ డిపోయందు 1½" మందమున బిటుమెనియస్ కాంక్రీటు వేయుట.	560-00
6.	కర్నూలు జిల్లా, నంద్యాలలో కంకర చేయబడిన బస్ డిపోయందు 1½" మందమున బిటుమెనియస్ కాంక్రీటు వేయుట.	1,050-00
7.	చిత్తూరు జిల్లా, తిరుపతి బస్ డిపోకు 7'-0" ఎత్తున ప్రహరీ గోడను ముళ్ల యినుప తీగల కంచెతోపాటు నిర్మించుట మరియు గేటు స్తంభములను నిర్మించుట.	875-00
8.	తిరుపతిలో కొన్ని అయిటముల పనుల నిర్మాణము (1) వాషింగ్ రాంప్ (2) వాషింగ్ ప్లాట్‌ఫారమ్ (3) ఇటుక స్తంభములపైన 12'×12'×8' టాంకును, ఎలక్ట్రిక్ మోటారుకు ఒక గది నిర్మించుట.	520-00
9.	తిరుపతి బస్ డిపోయందు కొన్ని అయిటముల నిర్మాణములు (1) FOIC గది (2) వాచ్&వార్డ్ మరియు (3) పెంట్‌కాబిన్లు	220-00
10.	తిరుపతి బస్ డిపోయందు కొన్ని అయిటముల పనుల నిర్మాణము (1) సెప్టిక్ టాంక్, (2) హ్యాండ్ పైప్ కల్వర్ట్సు	150-00
11.	చిత్తూరు జిల్లా, తిరుపతి బస్ స్టేషన్ యార్డునందు పోలింగ్, మెటలింగ్, మూరుమింగ్, సాండ్ ఫిల్లింగ్ మరియు కర్బింగ్.	250-00
12.	గుంటూరు జిల్లా, మాచెర్ల డిపోవద్ద సిబ్బందికి విశ్రాంతి గదులు నిర్మించుట.	180-00

రిజిస్టరుకాని కాంట్రాక్టర్లుకూడ టెండర్లు పంపుకొనవచ్చును. కాని వారికి పని యిచ్చుటకుముందు వారు తమ సాల్వెన్సి సర్టిఫికేటు, అనుభవము, మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్లను, దాఖలుపర్చి తమ పేర్లు రిజిస్టరు చేయించుకొనవలెను.

పై పనులకు సంబంధించిన టెండరు షెడ్యూళ్లు రు. 5-10 పైసలను నగదుగా గాని లేక పనిఖూర్తుద్వారా గాని చెల్లించి, అన్ని అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., గుంటూరు డివిజన్, గుంటూరు-1 నుండియు; లేక 1 నుండి 11 వరకుగల అయిటములకు అసిస్టెంట్ ఇంజనీరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కర్నూలు వారినుండియు అన్ని పనిరోజులలోను పొందవచ్చును. పై పనులకైన డ్రాయింగులు అన్ని అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము, గుంటూరు డివిజన్, రెడ్‌టాంక్, గుంటూరు మరియు 1 నుండి 11 వరకుగల అయిటములకు అసిస్టెంటు ఇంజనీరుగారి కార్యాలయము, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కర్నూలులోను ఆఫీసు పనిచేయు అన్ని రోజులలోను పరిశీలనకై అభించగలవు.

ధరావతు సొమ్ము లేని టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

CP/APSRTC-25

క్రీడారంగం

భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ల లోపాలు

ఘూకుడు, చొరవ ముఖ్యమని పాశ్చాత్య నిపుణుని సూచన: యూసఫ్, అఫ్జల్‌ల ఆట ప్రసంశ

న్యూఢిల్లీ, డిశం 8: భారత ఫుట్‌బాల్ ఆటగాళ్ల పాదాలలో చురుకుతనం తక్కువని హంగేరియన్ తతబన్యాల్ క్లబ్ జట్టు మేనేజర్ శ్రీలాస్ జ్లాస్‌కిస్ తెలియజేశారు. ఈ జట్టు, భారత దేశంలో కొన్ని ప్రదర్శన ఆటలు ఆడి ఉంది.

భారతీయ ఆటగాళ్ళు అవసరమైనదాని కంటే చాలా ఎక్కువగా బంతిని పట్టుకొని ప్రేక్షకులదాకలని తనకు తోచిందన్నారు. దీని వల్ల తాము దూసుకొని పోవటం మూలంగా సాధించిన ప్రయోజనంలో చాలభాగం కోల్పోతున్నారని హంగరీజట్టు మేనేజర్ చెప్పారు.

త్వరితంగాను, ఘూకుడుగాను దూసుకుపోకటం వారికెంతో ఉపకరించగలదన్నారు. 'నిమాత్రం జాప్యం లేకుండా గోలుచేయకోవటమే వారికి లక్ష్యంగా ఉండాలని అన్నారు.

భారతీయుల వృష్ణశ్రేణి యూరోపియన్ అంతర్జాతీయజట్లతో సమానపాయాలో వున్నదని అయన చెప్పారు.

యూసఫ్, అఫ్జల్, జర్నైల్ సింగుల ఆటను ఆయన ముఖ్యంగా ప్రశంసించారు. మాతోపాటు విజంగా అద్భుతంగా ఆడారు. అన్నారు.

హంగరీలోని ప్రముఖ ఫుట్‌బాల్ క్లబ్బులు మూడింటిలో తాతబన్యా ఒకటి.

డ్యురాండ్ ఫుట్‌బాల్ ఫైనల్లో మోహన్ బగన్

న్యూఢిల్లీ, డిశంబర్ 7: ఇక్కడ జరుగుతున్న డురాండ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో మోహన్‌బగన్‌జట్టు, తాతా స్పోర్ట్సు (బాంబాయి) జట్టును ఓడించి ఫైనల్సు ప్రవేశించింది. ఇందులో మోహన్‌బగన్ ఒక్క గోలుమాత్రం చేసింది. తాతా స్పోర్ట్సు జట్టు ఒక్క గోలుకూడా చెయ్యలేకపోయింది.

రంజీ ట్రాఫీకి మద్రాసు జట్టు

మద్రాసు, డిశంబర్ 7: రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీలో ఈ నెల 25, 26, 27 లో మద్రాసు, కేరళజట్లు ఆడతాయి. ఈ ఆటలు తెల్లిచ్చేరిలో జరుగుతాయి. మద్రాసు టీములో క్రిపాల్‌సింగ్ (కెప్టెన్), వి. వి. కుమార్, మిల్లాసింగ్, వి. రా జా రా మ్, హెచ్. డి. బల్లార్, పి. కె. వెంకటరామన్, ఎ. జి. సత్యేందర్ సింగ్; ఎస్. జగదీశ్, ఆర్, రమేశ్. యు, ప్రభాకరరావ్, జి. థామస్, ఎస్, రామ్‌లు వున్నారు.

సింహళం జట్టుకు అపజయం తప్పిన వైనం

మద్రాసు, డిశంబర్ 7: మద్రాసులో విశ్వ విద్యాలయాల జట్టుతో సింహళంజట్టు క్రికెట్ ఆట డ్రాగా అంతమైంది. సింహళం జట్టుకు పజయం కల్గకుండా జయసింహ్, డి. సి. డిసిల్వాల్లు సింహళం జట్టును రక్షించారు.

విశ్వ విద్యాలయాల జట్టు విజయం సాధించాలంటే 85 నిమిషాలలో 89 పరుగులు చేయవలసిన స్థితిలో పడింది. కాని ఆట ముగిసేవేళకు అన్నిపరుగులు చేయలేకపోయింది. 11 పరుగులు తక్కువ అయినాయి.

సింహళం జట్టు రెండవ ఇన్నింగ్సులో జయసింహ, డిసిల్వాలు బాగా ఆడారు, జయసింహ ఆటలోకి వచ్చినతర్వాత, అప్పటికి 131 గా వున్న స్కోరు 20 నిమిషాలలో 171 అయింది. ఆతర్వాత అతను అవుటయినాడు.

బెంగుళూరులో మొదటి టెస్టు

మద్రాసు, డిశంబర్ 9: భారతజట్టు, సింహళం జట్టుల మధ్య మొదటి టెస్ట్ డిశంబరు 11 మొదలు 14 దాకా బెంగుళూరులో జరుగుతుంది. ఆకాశవాణి ఆటవిడుగూర్చి సమీక్షను ప్రసారచేస్తుంది. ప్రసార సమయాలు:- ఉదయం 10-30 మొదలు 12-15 దాకా; తర్వాత మధ్యాహ్నం 2 మొదలు 3 దాకా, ఆపిమ్మట 3-20 మొదలు 4-55 దాకా.

గరిమెళ్ళ కుమారస్వామి కాలధర్మం

శ్రీకాకుళం, డిశంబరు 7: ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మద్రాసు శాసనసభ మాజీ సభ్యుడు శ్రీ గరిమెళ్ళ కుమారస్వామి తమ 66 వ ఏట ఈనెల మూడవ తేదీన కాలధర్మం చెందారు.

శ్రీ కుమారస్వామి కాంగ్రెసులో సభ్యత్వ సంవత్సరాలు పనిచేశారు.

డిశంబరు 6 వ తేదీన జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ పోలాకి సూర్యనారాయణ సానుభావ సభకు ఏర్పాటు చేశారు. ఈ సభకు శ్రీ కొమర శంకరనారాయణ్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పుల్లెల సీతారామయ్య (మాజీ ఎం. ఎల్. సి.), కన్నెపల్లి సత్యనారాయణ, పోలాకి సూర్యనారాయణ, రాధాశ్యాం అనబడే ఎం. కృష్ణమూర్తి శ్రీ కుమారస్వామి దేశానికి చేసిన సేవలను ఉగ్గడించారు. తర్వాత సానుభావ తీర్మానం చేయబడింది.

మార్కాపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఒంటిపిడ్డుచే లాగబడు రెండు చెత్తబండ్లను, ఒక నైట్‌సాయిల్ బండిని సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 17-12-64 తేది సా. 4-00 గంటలలోగా ఈ క్రింది సంతకపుదారునికి కోరబడుచున్నవి.

స్పెసిఫికేషనులు, టెండరు షరతులును ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

(సం) పి. బాలకృష్ణరావు,
కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు.
మునిసిపల్ ఆఫీసు, మార్కాపురం.

కొత్తపేట పంచాయితీ, తూర్పు గోదావరిజిల్లా

టెండరు నోటీసు

యీ దిగువ సుదర్శనించిన అయిటములకు సీల్డు టెండర్లు మరియు కొటేషన్లు తేదీ 19 డిసెంబరు 64 నం॥రం సా॥ 4-30 గం॥లు వరుకు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారి వద్ద పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు షరతులు, కొటేషన్లు వివరములు పంచాయితీ ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములోగాని, వ్రాసిగాని తెలుసుకొనవచ్చును. డిపాజిట్లు లాభరూపముగా చెల్లించవలయును. డిపాజిట్లు చెల్లించకుండా దాఖలుచేసిన టెండర్లు నిరాకరించబడును.

టెండర్లు	ఎస్టిమేట్లు విలువ	టెండరు డిపాజిట్టు
I (1) రోడ్లు పనులు-7-	రు. 18970	రు 100కి రు 5/లు చొ॥న
(2) సెప్టిక్కు టాంకులెట్రీను 1కి	రు. 2000	-డిటా-

షరా:-పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు దాఖలుచేయవలయును.

II కొటేషన్లు.

(1) పంచాయితికి కన్వర్వెన్సీ సామానులు సప్లయి చేయుట-డిపాజిట్టు రు. 25/-

(2) మీనాదియలు సిబ్బందికి 64-65 నం॥రం దుస్తులు సప్లయి చేయుట-డిపాజిట్టు-రు. 30/-లు.

ఎన్. సుబ్రమణ్యం,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. గుంటూరు డివిజన్, గుంటూరు-1 వారిచే వారి ఆఫీసునకు 15-12-64 తేది మ॥ 3-00 గంటలలోగా చేరునట్లు సీలువేయబడిన వేర్వేరు కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను అదేరోజు మ॥ 3-30 గంటలకు తెరువబడును. అసమయమునకు టెండరు దార్లందరు హాజరుకావలయునని కోరబడుచున్నారు.

క్ర. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము
1.	గుంటూరువద్దగల డిపో ఆఫీసు మరియు బస్‌స్టేషన్ భవనమునకు (గ్రౌండ్‌ఫ్లోర్) ఎలెక్ట్రిఫికేషన్ చేయుట ...	రు. 180-00

టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. గుంటూరు డివిజన్, రెడ్‌టాంక్, గుంటూరు వారికి వాటి ఖరీదుక్రింద రు. 5-10 లు నగదుగాని లేక మనిఆర్డరు ద్వారాగాని చెల్లించి, ఆఫీసు పనిచేయు అన్నిరోజులలోను పొందవచ్చును. పై పనికి సంబంధించిన డ్రాయింగులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము, గుంటూరు డివిజన్, గుంటూరునందు, ఆఫీసుపనిచేయు వేళలలో అభించగలవు.

ధరావతు సొమ్ము లేకుండా వచ్చు టెండర్లు నిరాకరించబడును. రిజిస్టర్ కాబడిన కంట్రాక్టర్లు మాత్రమే పై పనికి టెండరు చేయవలయును.

CR/APSRTC-26

సిటీ హైస్కూలు, జాతీయ విద్యాలయాల నిర్వహణ

ప్రభుత్వం స్వీకరించాలని రాజమండ్రి పౌరసభ విజ్ఞప్తి

(వ్యక్తిగత విలేఖరి)

రాజమండ్రి, డిశంబరు 7: స్థానిక ఎస్. ఆర్. సిటీ హైస్కూలును, జాతీయ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలును తక్షణం ప్రభుత్వం తీసుకుని, స్వయంగా గాని, మున్సిపాలిటీ ద్వారాగాని వాటిని నిర్వహించే ఏర్పాటు చేయించి, విద్యార్థులకు విద్యాబోధం భద్రతను కలుగచేయాలని కోరుతూ రాజమండ్రి పౌరసభ రెండు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యమున గత శనివారం మల్లిగవారి వత్రంలో జరిగిన యీ సభకు శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. పై తీర్మానాలను సభాధ్యక్షులే ప్రతిపాదించారు.

విద్యాపోషకులు, దాతృత్వులు అయిన స్వర్గీయ కంబమెట్టి సీతారామచంద్రరావుగారిచే ఏర్పాటు చేయబడి, వారి కుటుంబీకులవారిచే నిర్వహింపబడుతున్న ఎస్. ఆర్. సిటీ హైస్కూలు భవనముల దుస్థితి, అందువల్ల పేర్చేరుచోట్ల గత 6 నెలలుగా విద్యార్థుల తలిదండ్రుల, ఉపాధ్యాయుల కృషితో, విద్యాశాఖవారి సహకారంతో స్కూలు నడుపబడవలసి వచ్చిన పరిస్థితులను, నిర్వహణ క్రమంగా శేకపోవటం విషయాలను సభాధ్యక్షులు వివరించారు.

పై తీర్మానాలలో క్రింది విధంగా పేర్కొనబడినది:

"ఎస్. ఆర్. సిటీ హైస్కూలును తక్షణమే జనవరి 1965 నుంచి ప్రభుత్వము తీసుకుని, తాము స్వయంగాగాని, మునిసిపాలిటీ ద్వారా గానీ నిర్వహించి ఏర్పాటు చేయించి అందులో చదువుకుంటూఉన్న 1000 మంది విద్యార్థులకు విద్యాబోధన భద్రత కలుగజేయాలి. అట్లాగే ఏనాడో అసహాయోద్యమ రోజులలో జాతీయ విద్యాలయంగా ప్రజల ఉదార విరాళములతో ఏర్పడి, యిప్పుడు జాతీయ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలుగా 600 విద్యార్థులకు ఉపయోగపడుతూ, సంవత్సరానికి రు. 10000 ఆదాయ వనరుగల విద్యాలయం నిర్వహణ కుంటుపడి కోర్టుల శెక్కడం విచారకరంగా ఉన్నది గనుక ఆ విద్యాలయంను కూడా ప్రభుత్వమువారు తీసుకుని తక్షణమే తాము స్వయంగాగాని, మునిసిపాలిటీ ద్వారాగాని నిర్వహించాలి."

శ్రీయుతులు కురువెట్ శ్రీరామమూర్తి (కొవ్విడి లింగరాజు, కొవ్వూరి నాగిరెడ్డి (వ. కాం ఉపాధ్యక్షులు), వాడ్రేవు బాపిరాజు, మంచిరాజు చంద్రశేఖరం, ఆచార్య దామెర్ల వెంకటరావు, ముట్నూరి వెంకటసోమసుందరం, చిట్నూరి ప్రభాకరచౌదరి, వి. సుబ్బారావు, ఆర్. బి. సెండ్యాల, బొమ్మకంటి శాస్త్రి (విద్యార్థి ప్రతినిధి), మొక్కపాటి రామకృష్ణ ప్రభృతులు అనలే విద్యాలయాలు చదువుకునేవారికి చాలక బాధపడుతున్న ఈ రోజులలో, ఉన్న విద్యాలయాల నిర్వహణలోపాల వల్ల మూసివేయవలసిన దుస్థితికి విచారం వెలిబుచ్చి, యీ రెండు విద్యాలయాలు సవ్యంగా నిర్వహించబడుటకు ప్రభుత్వం స్వయంగా వీటి నిర్వహణ స్వీకరించాలనీ, లేనిచో పురపాలక సంఘానికి వప్పగించాలనీ, అనని వెంటనే జనవరిలో జరిగాలని కోరుతూ ప్రసంగించారు.

శ్రీ సోమసుందరం నిర్వహణాధికార వర్గం మార్పిడిచేస్తే చాలునన్నారు. దామెర్ల వెంకటరావు ముందుగా అట్లభిప్రాయం చెప్పిన ప్రభుత్వ నిర్వహణకు తమ ఆమోదం తెల్పారు.

జూనియర్ రెడ్‌క్రాస్ శిక్షణ శిబిరం

రాజమండ్రి, డిశంబరు 7: తూర్పు గోదావరిజిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యాన రాష్ట్రంలోని విద్యార్థినీ, విద్యార్థులకు రెడ్‌క్రాస్ (జూనియర్) శిక్షణ యిచ్చుటకు వారం రోజుల శిక్షణ శిబిరం, ధవళేశ్వరం జిల్లాపరిషత్తు హైస్కూలులో నవంబరు 29 నుంచీ నిర్వహించబడింది. ఈ శిబిరం ముగింపు సమావేశం గత శుక్రవారం విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. వి. బర్నే అధ్యక్షతను జరిగింది. డా. కె. పి. రామ్ము స్మృతికోసమ్యాన మిస్తూ, రెడ్‌క్రాస్ సంస్థ మానవసేవ చేస్తూవున్నదని మహాసంస్థ అన్నారు. ఆ సంస్థ ఆదర్శము, ప్రతిష్ఠలను యీ శిక్షణ పొందినవారు యినుమడింపజేయాలన్నారు.

శిక్షణ పొందిన 34 గురు విద్యార్థినులూ 250 మంది విద్యార్థులూ, కడియం నండ్లతోటలు చూచారు. గోదావరి నదిలోనే పడవ విహారం చేశారు. సీతానగర్ సత్యాగ్రహాశ్రమంలో గల కస్తూరిబా స్మారకసంస్థవారి సంఘసేవా శిక్షణ సంస్థను సందర్శించారు. పోటీలలో యోగ్యత గన్నవారికి డాక్టర్ శ్రీమతి రాధాబాయుడు బహుమతిప్రదానం చేశారు.

(పృ. 3)

'కంటింజెన్సీ ఫండ్' పెంచుతూ బిల్లు

ప్రతిపాదనకు అనుమతి

హైదరాబాదు, డిసెంబరు 6: ఆంధ్రప్రదేశ్ కంటింజెన్సీ ఫండ్ (సవరణ) బిల్లు ప్రవేశపెట్టడానికి ఆర్థికమంత్రికి శాసనసభ నేడు అనుమతి నిచ్చింది.

"రు 3 కోట్ల మొత్తం" అనేమాటల స్థానంలో "రు 5 కోట్ల మొత్తం" అని చేర్చడానికి ఈబిల్లు వుద్దేశించబడింది. శ్రీమతి రాణి కుముదినీదేవి అధ్యక్షస్థానంలో వున్నారు.

శ్రీ చెన్నారెడ్డి సభవారి అనుమతి కోరుతూ ఇదివరలో ఏర్పరచిన రు 3 కోట్లు వివిధ శాఖల అవసరాలు తీర్చడానికి చాలదని భావించబడిందని తెలిపారు. పైగా క్రొత్త సభకాలకు ఈ కంటింజెన్సీ నిధి నుంచి అడ్వాన్సుగా తీసుకుని ఖర్చు చేయవలసి వున్నదని అన్నారు. గ్రాంట్లలో మిగులు వుండడంలేదని చెప్పారు. అదీగాక అనేక అభివృద్ధి పథకాలపై అనుకోని ఖర్చు తగులుతున్నదన్నారు ఈ కారణాలవల్లనే నిధి మొత్తం పెంచుతూ చట్టాన్ని సవరించవలసి వచ్చినట్లు వివరించారు. త్వరలో రు 2 కోట్లకు సప్లిమెంటరీ గ్రాంటును సభవారి ఆమోదంతో పొందగలమని ప్రకటించారు.

దక్షిణ అరేబియా రాజ్యస్థాపన

ఒప్పందం కుదిరినట్లు బ్రిటిష్‌మంత్రి ప్రకటన

ఏడెన్, డిశంబరు 8: దక్షిణఅరేబియా ప్రాంతంలోవున్న అన్ని చిల్లర రాజ్యాలను కలిపి ఏకరాజ్యంగా ఏర్పాటు చేసేవిషయమై ఒప్పందం కుదిరినట్లు బ్రిటిష్ వలసల మంత్రి శ్రీ ఆంతోనీగ్రీన్‌వుడ్ నిన్న ఒక ప్రకటనచేశారు.

దక్షిణ అరేబియాలో 11 రోజులపాటు మంతనాలు జరిపిన అనంతరం ఆయన ఈ ఒప్పందం కుదిరినట్లు ప్రకటించారు.

నిలబడిఉన్న రైలుతో విద్యుత్ గుడ్సుబండి ఢీ

డ్రైవరు మృతి; గయపద్దన సంఘటన

కలకత్తా, డిశంబరు 7: నిన్నరాత్రి అర్ధరాత్రికి కాస్త ముందుగా గయ రైల్వే స్టేషనువద్ద ఒక ఎలక్ట్రిక్ గుడ్స్ (ట్రయిన్ మార్షలింగ్ యార్డులో నిలబడివున్న మరో రైలుకు ఢీ కొన్న వలితంగా ఆ గుడ్సుబండి డ్రైవరు మరణించాడు. అతని అసిస్టెంటు గాయపడ్డాడు.

డ్రైవరు శ్రీ ఈ. ఎస్. మిల్లర్ అక్కడికక్కడ మరణించారని, అసిస్టెంటు డ్రైవరు తీవ్రంగా గాయపడ్డాడని తూర్పు రైల్వేవారి ప్రకటన తెలియచేసింది. అసిస్టెంటు డ్రైవరును గయ రైల్వేఆస్పత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదం డిశంబరు 6 వ తేదీ రాత్రి 11½ గంటలకు జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారులు ఆ ప్రాంతానికి వెళ్ళారు.

బెంగుళూరు, డిశంబరు 5: మల్టీ-లింక్ ఆపరేటర్ డయలింగ్ (టంక్ టెలిఫోను సౌకర్యములు స్థానిక టెలిఫోన్ కేంద్రములో ప్రవేశపెట్టబడినవి.

ఈ సౌకర్యాల ప్రయోజనమేమంటే హుబ్లీ, మైసూరు, దవంగెరి, మంగుళూరు, టుంకూర్, బళ్ళారి పట్టణాలలోని టెలిఫోన్ కేంద్రాలలోని ట్రంక్‌కాల్ ఆపరేటర్లు మద్రాసులోని కాఫోసుకైనా డయల్‌చేయవచ్చు. బెంగుళూరులోని ఆపరేటర్లు అలాంటి ట్రంకాల్స్‌లో జోక్యంచేసుకోవలసిన అవసరముండదు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిశంబర్ 8: ప్రకాశం బజారు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	90/95
2. వస్తి జొన్నలు	65/68
3. పచ్చ జొన్నలు	53/61
4. వరుసు	148/168
5. కందులు	98/100
6. ఎర్రకందులు (పప్పువి)	87/98
7. పెసలు	85/88
8. మినుములు	62/69.00
9. అలకలు	
10. తనగలు	120/122
11. ఉలవలు	56/60
12. బెల్లము	60/75
13. మిర్చి	160/210
14. చింతపండు	70/105
15. ఉల్లిగడ్డ	40.50.00
16. గోధుమలు	160/160
17. ఎర్రగోధుమలు	115/120
18. మక్క గోధుమలు	128.00
19. కుసుమలు	87/88.00
20. నువ్వులు	130/165
21. ఇలాతి పలుకు చిన్నది	95/102
22. ఇలాతి పప్పు పెద్దది	120/134
23. ఆముదాలు	79/82
24. వత్తి గింజలు	40/50
25. మంచినూని	23/23.25
26. పెద్ద కందిపప్పు	130.00
27. చిన్న కందిపప్పు	120/125
28. మినపపప్పు	88.00
29. పెసరపప్పు	
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	135.00
32. లంక నెయ్యి	
33. దనియాలు	200/240
34. ఇలాతికాయ	77/80

వెండి మార్కెట్

హైదరాబాద్, డిశంబర్ 8: సుమద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 255-00
2. వెండి 10 గ్రాములు రు. 2-60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిశంబర్ 8:

వెండి కిలోగ్రాం	రు. 263.00
వెండి విత్తిరధర (10 గ్రాములకు)	రు. 2.66

వేరుశనగ నూనె

మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా

100 కిల

భారత విమానబలం విస్తరణ: ఆధునికీకరణ

ప్రభుత్వ ప్రణాళికల వివరాలు: లోక్‌సభలో శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 7: కొన్ని కీలక ప్రాయమైన ప్రాంతాలను కాపాడటానికి భారత విమానబలం, యోధ కులతో గూడిన విమానాల తోపాటు, భూమి నుంచి అంతరిక్షానికి ప్రయోగించే యోధితాస్త్రాలను గూడా ఉపయోగిస్తుందని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

భారత విమానబలంయొక్క పటాన్ని 45 స్క్వాడ్రన్లకు హెచ్చించటం జరుగుతుందని, భారత విమానబలం విస్తరణకు, ఆధునికీకరణకు ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికల వివరాలను సేర్కొంటూ రక్షణమంత్రి వివరించేశారు.

వైమానిక రక్షణ ప్రణాళికను రూపొందించినప్పుడు భారతదేశంయొక్క ఉత్తర, ఈశాన్య సరిహద్దులకు వటస్థమైన రాడార్ రక్షణకవచాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరత తమగూడా గుర్తించటం జరిగిందన్నారు. అధిక శక్తివంతమైన కొన్నిరాడర్ స్టేషన్లను వెంకొల్పటంవల్ల, యీ ప్రాంతాల్లో తగు విధమైన రాడార్ రక్షణ లభిస్తుందని శ్రీ చవన్ తెలియజేశారు.

భూమినుంచి 6–12 మైళ్ల మధ్య దూరంలో 'వాతావరణంలోని లోపలి' వార్తాప్రసారానికి ఆధునిక ప్రక్రియ ఒకటి వ్యవస్థీకరించబడ్డదనీ, యీ రాడార్ స్టేషన్లకు అందగా అలాంటి వార్తాప్రసార వ్యవస్థగూడా ఒకటి స్థాపించబడుతుందనీ మంత్రి చెప్పారు. ఈ రాడార్ స్టేషన్లసంఖ్య, వాటిని వెంకొల్పే ప్రదేశాలు, మొదలైన వివరాలను వెల్లడించటం, భద్రతా కారణాల దృష్ట్యా ఉచితం కాదన్నారు.

విమానబలంస్క్వాడ్రన్లలో బాంబులువిడిచే యుద్ధవిమానాలు, తేలికరకం బాంబర్ విమానాలు, రవాణా, 'మేరిటైమ్ రెకీ', 'స్ట్రాటెజిక్‌రెకీ' దళాలు, ఉంటాయని ఒక లిఖిత పూర్వక సమాధానంలో శ్రీ చవన్ పేర్కొన్నారు.

వాంపైర్‌లు, మిస్టర్లు, తుఫానీలు, మొదలైన పాతరకాల విమానాలు ఎక్కువగా ఉన్న బాంబర్ యుద్ధవిమాన స్క్వాడ్రన్లను దేశంలో తయారుచేయబడున్న మరింత ఆధునికమైన వాట్, హ్యాంట్, ఎఫ్.–24, మిగ్–21 లాంటి విమానాలచే పునర్ఘటనం చేయవలసి ఉన్నదని రక్షణమంత్రి తెలియజేశారు.

నాట్ విమానాలు తయారవుతున్నాయనీ, హెచ్.ఎఫ్–24 విమానాలు, త్వరలో అందగలవని ఆ శిక్షణ్నామసీ గూడా అయన చెప్పారు.

రష్యానుంచి 6 మిగ్గులు

క్రిందటి సంవత్సరం సోవియట్ యూనియన్ ఆరు మిగ్ విమానాలను సప్లయి చేసింది. మూడు మిగ్ స్క్వాడ్రన్లు వ్యవస్థీకరించే నిమిత్తం, యింకా ఎక్కువ మిగ్ విమానాలు రానున్నాయి. మిగ్‌లు 'అభివృద్ధిపరచబడిన హెచ్.ఎఫ్–24 విమానాలు, శబ్దవేగాన్ని మించి ప్రయాణం చేయగల సూపర్‌సానిక్ విమానాలు. ఈ రెండు రకాల విమానాలను తయారు చేయటానికి హిందూస్థాన్ ఏరోనాటిక్ కంపెనీకి అర్డర్లు యిచ్చి ఉన్నాను' అని ఆయన తెలిపారు.

రవాణా విమానాల లక్షణ అవసరాలను లట్టుకునేందుకుగాను, కొన్ని హెలికాప్టర్, కారిబో, డకోటా విమానాలను, సహాయ కార్యక్రమ క్రింద తెప్పిస్తున్నాము" అన్నారు.

వైనిక అవసరాలకు, సరిహద్దు రక్షణల సంస్థ సరిహద్దు ప్రాంతాలు, నీపా, నాగ ప్రాంత పాలక వ్యవస్థ నాగ ప్రాంత పాలక వ్యవస్థ నాగ ప్రాంతంలోని సివిల్ పోలీసులు—యీ వర్గాలవారి అవసరాలను వాయు మార్గంలో సప్లయి చేయటానికి వీలుగా భారత విమానబలాల శక్తి సామర్థ్యాలను పెంపొందించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

బాగా పాతబడిపోయిన డకోటాల స్థానే కొత్తవాటిని పెట్టవలసి వుంటుందన్నారు. ఉత్తరోత్తరా ఏఎన్–12 విమానాలు, భారీ వాహనాలుగా రానున్నాయనీ ప్రస్తుతం జేశంలో తయారవుతున్న ఎల్‌ఓ–748 సివిల్ విమానాలను వైనిక విమానాలుగా మార్చి, మధ్య రకపు రవాణా విమానాలుగా రూపొందించటంపై యింకా ఒక నిర్ణయం తీసుకోవలసి ఉన్నదని మంత్రి చెప్పారు.

అగ్రప్రాంతాల్లోని మనుష్యులకు సన్నయిలు చేరవేయటానికి, క్షతగాత్రులైనవారిని తరలించటానికి వార్తాప్రసారానికి, చారచర్యలకు యింకా యీ విధమైన యితర పనులను విమానబలానికి హెలికాప్టర్లు అవసరమని ఆయన తెలియజేశారు. దీనికోసం, ఏఎన్–4' హెలికాప్టర్లను సోవియట్ యూనియన్‌నుంచి కొంటున్నామనీ, మొదట్లో ఫ్రాన్స్‌నుంచి తెప్పించిన 'ఎటాయల్' రకం హెలికాప్టర్లను హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీవారు తయారు చేయనున్నాకనీగూడా రక్షణమంత్రి చెప్పారు.

అంతరిక్ష పరిశోధక స్థావరాల కార్యకలాపాలకు భారత విమానబలం యిప్పుడు 'అస్టర్' విమానాలను ఉపయోగిస్తున్నదనీ హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్‌సంస్థ తయారుచేసిన 'ఎఎం–3–11' రకం విమానాలను ఆమోదించి, 30 విమానాలను తయారుచేయటానికి అర్డర్లు యిచ్చి ఉన్నామని చెప్పారు. వీటిలో కొన్ని యీ సంవత్సరాంతానికి అందగలవన్నారు.

'అర్‌ఫ్యూస్ 703' ఈ ఇంజన్‌ను మరింత అభివృద్ధిపరచేందుకు, టర్బైల్ సిడ్లీ ఇంజన్ కంపెనీ పంపిన ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని రక్షణ ఉత్పత్తి వ్యవహారాలమంత్రి శ్రీ ఏ. ఎమ్. తారిఖ్, మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

పద్మజానాయుడు

కలకత్తా, డిశంబరు 7: పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా మిస్ పద్మజానాయుడు పదవీకాలం పొడిగింపబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ సేన్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.



ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ నెల 3 వ తేదీన లండన్‌లో పారిశ్రామికవేత్తలను సందర్శించారు. ఆ సమయంలో పారిశ్రామికవేత్తల సమాఖ్య అధ్యక్షుడు సర్ పీటర్ రంగ్ (ఎడమ) శ్రీ శాస్త్రి మెడలో పూలమాలవేస్తున్న దృశ్యం. (యు. పి. ఐ.)

ధాన్యంరూపంలో శిస్తు వసూలు సాధ్యంకాదు

సుబ్రహ్మణ్యం ప్రకటన: బియ్యం సేకరణపట్ల కేంద్రమంత్రి సంతృప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 7: భూమిశిస్తును, ధాన్యం రూపంలో వసూలు చేయటం సాధ్యంకాదని ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

భూమిశిస్తులో కొంత భాగాన్ని ఆహార ధాన్యాల రూపంలో వసూలు చేయాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించిందా? అని శ్రీ సీతారామ్ జైపూరియా, దేవకీనందన్ నారాయణ్‌లు ప్రశ్నించగా ఆహార మంత్రి పై విధంగా జవాబిచ్చారు.

ఈ విషయాన్ని గురించి, గతమాసం జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చజరిగినప్పుడు మైసూరు, పశ్చిమ బెంగాల్—యీ రెండురాష్ట్రాలు తప్ప తక్కినవన్నీరాష్ట్రాలు, యీ ప్రతిపాదనను వ్యతిరేకించాయి. పైగా యిందులో యింకా అనేక చిక్కులున్నాయి. రైతులు కొలిచే ధాన్యాల నాణ్యము, ప్రమాణాలను కనిపెట్టి ఉండటానికిగాను గ్రామ స్థాయిలో దీని కొక యంత్రాంగం కావాలి. మీరు మూలప్రదేశాలలో చిన్న చిన్న మొత్తాల్లో యీ ధాన్యాలను నిలవచేయటం ఒక సమస్య. ఈ విధంగా ధాన్యం వసూలుచేయాలంటే బోలెడంత ఖర్చు అవుతుంది. ఈ అన్ని కారణాలవల్ల యిది, ఆచరణసాధ్యమైన ప్రతిపాదనకాదు." అని ఆహారమంత్రి వివరం చేశారు.

ఈ ప్రతిపాదనను గురించి మైసూర్ ప్రభుత్వం ఉత్సాహంగాఉన్న కారణంచేత, ప్రయోగాత్మక చర్యగా యత్నించి చూడమని కేంద్రం, మైసూరును కోరింది. అని శ్రీ పి. డి. పణి ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిచ్చారు.

బియ్యం సేకరణ; సుబ్రహ్మణ్యం సంతృప్తి

మిగుల రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న బియ్యం సేకరణ బాగా సంతృప్తికరంగా ఉన్నట్లు ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

గతమాసం జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం చేసిన నిర్ణయాన్ని పరస్కరించుకొని, ఆంధ్ర, మదరాసు, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా ప్రభుత్వాలు లోటు రాష్ట్రాలకు సప్లయి చేయటంకోసం దాదాపు 20 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వ భాతాలోకి సేరించటానికి అంగీకరించి ఉన్నాయని శ్రీ ఐ. జె. గుర్జాల్ ప్రశ్నకు సమాధానంగా ఆహారమంత్రిచెప్పారు.

ఆంధ్రలో సేకరణ

ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్, డిశంబర్ మాసాల్లో సేకరణ సంతృప్తికరంగా ఉన్నదన్నారు.

కాయధాన్యాల రవాణాలపై నిర్బంధాలను లొంగిందనందువల్ల నాటిధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని శ్రీ దేవకీ నందన్ నారాయణ్ చెప్పారు.

దీనికి ఆహారమంత్రి జవాబుచెప్పుతూ, వాటి రవాణాపై నిషేధం ఉన్నప్పుడు కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరిగిపోవటం ఆరంభించాయనీ, యిప్పుడు నిషేధం తొలగించిన తరువాత ధరలు, దేశవ్యాప్తంగా నిలద్రొక్కుకుంటున్నాయనీ వివరించేశారు.

'రాష్ట్రం అదనపుపన్నులు భరించేస్థితిలో లేదు'

—ఆర్థిక సంఘానికి ఇచ్చిన నివేదికాంశాలు

హైదరాబాదు, డిసెంబరు 7: రాష్ట్ర ప్రజలు ఇక కొత్తపన్నులు భరించే స్థితిలో లేరని చతుర్థ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. ప్రభుత్వరంగంలో కొత్త పన్నులకు ఏమాత్రం అవకాశంలేదని కూడా సూచించింది.

ప్రభుత్వం సమర్పించిన 255 పుటల నివేదికలో రాష్ట్ర సభుకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వ బరువు బాధ్యతలను చర్చించడం జరిగింది. కేంద్రంనుంచి ఇతోధిక భననపోయం అవసరాలపై సమంజసమయి వాదనలు పొందుపరచ బడినవి.

రాష్ట్రంలో అమలులోవున్న వివిధ రకాల పన్నులను ప్రస్తావించి ఇలా వివరించింది.

"దేశంలో అన్నిప్రాంతాలలోకంటె ఆంధ్రలోనే భూమిపై పన్ను అధికం. అలాగే మోటారు శకటాలు వెళ్లలేని పన్నులలేటు చూస్తే సమ్రదాయ తరువాత దీనిదే స్థానం. అదికూడా కొన్నిసందర్భాలలో! అమ్మకంపన్ను సమాళ్ళ విషయంలో ఆంధ్రకు అరవ స్థానం వున్నది. నిజానికి ఇటీవలి పనియోగపన్నులలో అధికభాగం బయటనుంచి దిగుమతి అవుతున్నవి. వాణిజ్య కార్యకలాపాలు మద్రాసు, బెంగాల్, మహారాష్ట్రాలలో పోల్చితే ఇక్కడ చాలాతక్కువ.

"ప్రభుత్వం పన్నుల బాకీలు వసూళ్లకు, ప్రారంభించిన తాజా ఛర్యల ఫలితంగా మూడవ ప్రణాళికలఖరుకు రు 47 కోట్లు, నాలుగవ ప్రణాళికలో రు 89 కోట్లు 55 లక్షలు వసూలు కాగలదని భావించబడుతున్నది. మూడవ ప్రణాళిక చివర నాటికి రెవిన్యూవద్దు క్రింద రాజధిభర్యు ఇలా వుంటుంది; రెవెన్యూ వసూళ్ళు: రు 146 కోట్లు 25 లక్షలు, రెవెన్యూఖర్చు: రు151 కోట్లు 80 లక్షలు లోటు రు 5 కోట్లు 55 లక్షలు మూడవ ప్రణాళిక ఖరుకు ప్రభుత్వ బుణం రు 35 కోట్లు 30 లక్షలు అంద గలదు."

"ఆర్థిక సంఘం కోరినట్లు వసూళ్ళు—ఖర్చు ప్రతిపదికపై రెవిన్యూవద్దులో తేడా రు 180 కోట్లు 15 లక్షలు వుంటుంది. ఇది ఆర్థిక సంఘం సిఫార్సులు నర్తించే కాలంలో అమలులో వుండగలదు. రాష్ట్రప్రభుత్వం ఈ రు 180.15 కోటు మాత్రమేగాంచతుర్థ ప్రణాళిక లక్ష్యాల సాధనకుగాను మరో రు 114 కోట్లు సేకరించాల్సి వుంటుంది. కాని రాష్ట్రప్రభుత్వం ఖర్చులో పొదుపు, బకాయి పన్నుల వసూళ్ళు క్రొత్త పన్నులు ద్వారా రు 45 కోట్లు మించి వసూలు చేయలేదు. భూమిశిస్తు, అమ్మకపు పన్ను, మోటారుశకటాలపన్ను, ఇవన్నీ పూర్తి స్థాయికి వినియోగించుకోబడినవి."

నార్ల వెంకటేశ్వరరావు

న్యూఢిల్లీ, డిశంబరు 7: రాజ్యసభ సభ్యుడు, 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు అయిన శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అస్వస్థతనుండి సంతృప్తికరంగా కోలుకుంటున్నారు. ఆయనకు ఇటీవల కొద్దిగా గుండె పోటువచ్చినందున వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేర్చారు. మరికొద్ది రోజులు ఆయన ఆస్పత్రిలో ఉండవలసి ఉంటుంది.

సామాన్యజనంలో ఆధ్యాత్మిక ప్రబోధం

ప్రశాంతి విద్యన్మహాసభ ప్రారంభం

హైదరాబాద్, డిశంబర్ 7: ఆధ్యాత్మిక బోధనలను సామాన్య ప్రజలుగూడా అర్థం చేసుకొనుటకు మార్గాలను అన్వేషించాలని గవర్నర్ శ్రీ తానుపిళ్లై నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

ప్రశాంతి విద్యన్మహాసభ మూడురోజుల సమావేశాలను ప్రారంభిస్తూ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని సాధించడము సులభముగాదని ప్రతి ఆలోచనకు క్రియకు ఆధ్యాత్మిక ప్రాతిపదిక వుంటుందనే వాస్తవాన్ని ప్రతిఒక్కరు గుర్తిస్తే సంఘంలోవుంటున్న అసహీనతలు, దుర్గుణాలు చాలావరకు తగ్గగలవని గవర్నర్ చెప్పారు. శాస్త్రీయ దృక్పథానికి, ఆధ్యాత్మిక చింతనకు సర్దవుండవలసిన అవసరం లేదనీ, మహాసభలోనే కొంతమంది ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు సభ్యులుగా వున్నారని కూడా ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షోపన్యాసములో లౌకికము అంటే నాస్తికత్వముగాదని చెప్పారు. లౌకిక రాజ్యమంటే మతముతో ప్రభుత్వము జోక్యము పెట్టకోవక పోవడమేనని అన్నారు.

శ్రీ సత్యసాయిబాబా వారు భక్తులకు సందేశమిస్తూ పరిశుద్ధమైన మనస్సు పవిత్రమైన హృదయం సాధించడము తక్షణావసరమనీ, ప్రజలు ధర్మాన్ని రక్షిస్తే, ధర్మం ప్రజలకు రక్షగా వుండగలదని చెప్పారు.

ప్రారంభములో పార్లమెంటు సభ్యులు శ్రీ బూర్గుల రామకృష్ణారావు సభ లక్ష్యాలను వివరించి ప్రపంచ శాంతి స్థాపనకోసము ఈ సంస్థ ఏర్పడిందని అన్నారు.

పి. వి. జి. రాజు విశాఖకు ఆగమనం

విశాఖపట్నం, డిశంబరు 7: పంజాబులో కారు ప్రమాదం పాలైన తర్వాత స్వస్థానానికి తిరిగివస్తున్న రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు నేటి మధ్యాహ్నం విశాఖపట్నం విమానాశ్రయంలో అదరపూర్వకమైన స్వాగతం యివ్వబడింది.

శ్రీ రాజు వెంట ఆయన సతి, శిశువు కూడా ఉన్నారు.

శ్రీ రాజును ఆయన గురువు స్వామి జ్ఞానాంగిస్వామి, కలెక్టరు శ్రీ అబిద్ హుస్సేన్, జాయింటు కలెక్టరు శ్రీ వీరరాఘవన్, రాజా సాగి సీతారామరాజు, శ్రీ టి. ఎస్ ఎస్. రాజు ప్రభృతులు ఆహ్వానించారు. ఆయనను పూలహారాలతో ముంచెత్తారు.

వాల్తేరులోని ఆయన భవనానికి శ్రీ రాజును అలంకృతమైన జీపులో కార్య పూరేగింపు వెంటనంటిరాగా తీసుకని వెళ్ళారు. దారిపొడుగునా స్వాగత తోరణాలతో అలంకరించారు. శ్రీ రాజు కనబడగానే ప్రజలు జయజయధ్వానాలు చేశారు. (స్వ. వి.)

హిందీవారికి రేడియోలో దక్షిణాది భాషల బోధన

ఎం. పి. ల సూచనకు ఇందిరాగాంధీ సుముఖత

న్యూఢిల్లీ, డిసెంబరు 7: హిందీ మాట్లాడే వారికి రేడియోద్వారా దక్షిణ భారతీయ భాషలను నేర్పాలని తమ మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సలహా సంప్రతింపుల సమావేశంలో చేయబడిన సూచనను సమాచార, ప్రచారశాఖలమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు మెచ్చుకున్నారు.

అయితే ఇది సాధ్యంకాగలదో, లేదో అయనకు తెలియటంలేదని ఆమె చెప్పారు.

హిందీలో విషయాలను పొందు పరచటం, ముసాయిదాలు తయారుచేయటం ప్రయోగాత్మక ప్రాతిపదికపై సమాచార, ప్రచార శాఖల మంత్రిత్వశాఖ తాలూకు 40 సెక్షన్ల ప్రవేశ పెట్టబడిందని ఆమె తెలియచేశారు ఈ సందర్భంలో అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ జారీచేసిన ఆదేశాలన్నీ అమలు చేయబడుతున్నాయని, సాధ్యమైనంత వరకు సులభమైన హిందీలో వ్రాయటానికి అధికారులకు ప్రోత్సాహం యివ్వబడుతున్నదని ఆమె చెప్పారు.

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

శక్తివంతమైన మా ఆయుర్వేద పౌరధము 'SOMRAJI' తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగించును. మా కు మేలుచేయుటకై 1000 రూపాయల కొక్కొక్క పాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.

Punjab Ayurved Bhavan (B)
P. O. Katri Sarai (Gaya)

బలముగా మరియు ఓపిగా ఉండుటకు

పారె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి. పూనా-2

పారె మాల్టెక్స్ బిస్కట్లు

heros' SBC-221TEL

ఋతుక్రమం ఆలస్యమైతే?

విదేశపదవద్దు ప్రఖ్యాతిగాంచిన దేవపిల్లు వాడండి

లాంక్రోర్యుస్టాకెట్టు 28 మాత్రలుచెలదు॥ సగంకోర్యుస్టాకెట్టు 14 మాత్రలుచెలదు॥ ప్రతిపొట్లమందును ప్రతిపొట్లమందును

దేవపిల్లు ముఖ్యంగా అలస్యమైన క్రమముగాకాక పోయిన, బూధతోకూడిన, నేత్ర అగపోయినబహుదుదేవపిల్లు బాగుగ గుణమిస్తుంది

1. అస్థిసంబంధములలోను శీఘ్రముగాను, ఉదరాపుము గాను పనిచేయును కనిపిస్తుంది
2. ఫిర్యాదులను అరికట్టుటకు ఎక్కువగా కలగంపడు.

MFRS: SEENU & CO., MADRAS-21

మేనేజర్. పాలపాటపల్లి గంగరాజు & కంపెనీ, మెయిన్ రోడ్, తిని (తూ॥గో॥ జిల్లా)
మెనర్స్. పారమౌంట్ మెడికల్ స్టోర్సు, విశాఖపట్నం—1.

— విక్స్ యొక్క క్రొత్త శక్తివంతమైన దగ్గు మందు

మొండి దగ్గును అపుజేయును

అక్కడే పనిచేస్తుంది, ఎక్కడ దగ్గు ప్రారంభమౌతుందో—దగ్గు నియంత్రణ కేంద్రములో





మీకు చికాకు మరియు నిద్రాభంగము కలిగించే దగ్గుతో బాధపడనవసరము లేదు. దగ్గు ఇప్పుడు మీ గొంతులోనే లేదని వైద్యశాస్త్రానికి తెలుసు. అసలు దగ్గు నియంత్రణ కేంద్రములోపల దగ్గు నియంత్రపరచబడును. గొంతు లోపల చికాకు మరియు ఛాతీలోని కఫము మీ దగ్గు నియంత్రణ కేంద్రమును ఉత్తేజపరచును—మీరు దగ్గుట ప్రారంభిస్తారు.

దగ్గును అపుజేయుటకు, మీ దగ్గు నియంత్రణ కేంద్రమును శాంతపరచుట అవసరము. విక్స్ ఫార్ములా 44 ప్రత్యేకమైన 'దగ్గును శాంతపరచు' పదార్థములు కలిగియున్నది. ఆ పదార్థాలు దగ్గు నియంత్రణ కేంద్రమునకు వెళ్ళి దానిని త్వరగా శాంతపరచడంతో దగ్గు ఆగిపోవును.

అదే సమయములో విక్స్ ఫార్ములా 44 లోని శక్తివంతమైన మందులు లోనికి పోయి కఫముతో మూసుకుపోయిన శ్వాస నాళములను తెరచుటకు, బాధారహితమైన ఛాతీలోని కఫమును వేదించుటకు, గొంతులోని చికాకులను నివారణ కలిగించుటకు, బాగుగా పనిచేయును.

విక్స్ ఫార్ములా 44 మీకు దగ్గునుండి త్వరగా బాగా నివారణ కలుగజేయును—దగ్గు బాధ లేకుండా రాత్రంతా మీరు హాయిగా నిద్రపోతారు.



విక్స్ ఫార్ములా 44

కాఫ్ మిక్చర్—అక్కడే పనిచేస్తుంది ఎక్కడ దగ్గు ప్రారంభమౌతుందో

రెండు చైనాల విధానం: భారత్ పై చైనా ఆరోపణ

త్వరలో జవాబు పంపనున్నట్లు స్వరణ్ సింగ్

న్యూఢిల్లీ, డిశంబరు 7: భారత్ 'రెండు చైనాల విధానాన్ని' బలపరుస్తున్నదని చైనా చేసిన ఆరోపణను ఖండిస్తూ భారత్ త్వరలో చైనాకు జవాబు పంపనున్నదని విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ఒకరి ప్రశ్నకు వ్రాతమూలకంగా తెలియచేశారు.

చైనా నవంబరు 11 వ తేదీన పెకింగ్‌లో ఈ ఆరోపణ లేఖను అందచేసింది.

భారత ప్రభుత్వం చైనా సీపుల్స్ రిపబ్లిక్‌ను మాత్రమే గుర్తించి, దానితోనే దౌత్య సంబంధాలను ఉంచుకున్నదనే విషయం చైనా ప్రభుత్వానికి బాగా తెలుసునని మంత్రి చెప్పారు. భారత వ్యతిరేక ప్రచారపనులకు మాత్రమే చైనా ఇట్టి ఆరోపణ చేసిందనీ కూడా ఆయన తమ జవాబులో తెలియచేశారు.



కేశ శృంగారములోని సొగసు దనము

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్ వాడి కేశ శృంగారములోని సొగసుదనమును పొందండి. ఈ తల నూనె మీ కేశములను మృదువుగాను మరియు మనోహరముగా ఉంచుతుంది.

శిరోజాలంకరణకు సూచనలు:

తలకు స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను రాసి నున్నగా దువ్వుకోండి. తలకు వెనుక భాగము రిబ్బనుతో ముడివేయండి. జుట్టును పైకి ముడివేసి కదలకుండా ఉండేలాగా పిన్నులు పెట్టండి. మిగిలిన జుట్టును ఎడమ వైపుకు వ్రేలాడేలాగా ఉండనియండి. (1.వ బొమ్మ) ఈ జుట్టులో చిన్నదుద్దుచేసి వివరంగా దోపండి. (2 వ. బొమ్మ)

స్వస్తిక్ హెయిర్ పిన్ "అలంకార్"

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ మార్గశిర శు॥ పంచమి 1964 సం॥ డిసెంబరు 9 బుధవారం బు॥ పంచమి రా. 7-51; శ్రవణం సా. 6-7; వ్యాం రా. 10-31 ల 12-17 కు.

శు షష్ఠి డిసెంబరు 10 గురువారం గు॥ షష్ఠి రా. 9-47; ధనిష్ఠ రా. 8-33; వర్జ్యం తె. 4-18 ల 6-2 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు ద
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ మార్గశిర శు॥ పంచమి
బుధవారం

ఖమ్మం కర్మాగారం

రాష్ట్రంలో ఏదోఒకవిధంగా ఏదోఒక పరిశ్రమ ఏర్పాటు అవుతూ వుండకపోతే, ప్రణాళికల క్రింద ఎంతడబ్బు ఖర్చుచేసి అభివృద్ధి సాధించుకున్నా అది వాస్తవమైన అభివృద్ధి అనిపించుకోదు. ఆ పరిశ్రమ రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో ఏర్పడుతున్నదా, లేక, ప్రభుత్వ రంగంలో ఏర్పడుతున్నదా అనే ప్రశ్న ఇక్కడ అనవసరం. అంతేగాక, ఇటువంటి పరిశ్రమలకు విదేశీసహాయం ద్రవ్యరూపంలోగాని, సాంకేతిక నైపుణ్యం రూపంలోగాని అవసరమయ్యే పక్షంలో, అది ఏదేశంనుంచి లభిస్తున్నదని కూడా చర్చచేయడం వృథా ప్రయాసే అవుతుంది. ఏదేశం నుంచి మనకు సహాయం సదుపాయంగా లభిస్తే ఆ దేశంనుంచే ఆ సహాయాన్ని మనంగ్రహించవలసి వుంటుంది. ఇటువంటి విషయాలలో రాజకీయాల ప్రమేయం అనవసరం.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మంజిల్లాలో దుక్క ఇనుము కర్మాగారాన్ని 10 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పడానికి వీలుగా ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు లైసెన్సు మంజూరు చేసింది. అయితే దీనివెనుక కొంత కథ వుంది; ముందు ఇందుకుగాను లైసెన్సును కళింగపరిశ్రమలకు ఇవ్వడం జరిగింది. ఒక సంవత్సరం తర్వాత వారు విదేశీ సహాయ సముపార్జన విషయంలో వెనుండి, ఇతర విషయాలలో వెనుండి, ఏవో కొన్ని ఇబ్బందులకు గురియై దానిని వదులుకున్నారు. అప్పుడు ప్రభుత్వం ఆ కర్మాగారం లైసెన్సును రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ పరం చేసింది. పారిశ్రామికాభివృద్ధి సంస్థ అంటే ప్రభుత్వసంస్థ గనుక ఈ పరిశ్రమను ఇప్పుడు ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించుకొని, అందుకు అవసరమైన పనులు కొనసాగిస్తున్నది.

రాష్ట్రంలోనేకాక, దేశం అంతటా కూడా దుక్క ఇనుము కొరత ఏర్పడివుంది. ఇందువల్ల కొన్నికొన్ని కార్ఖానాలు దెబ్బతింటున్నాయి; మూతపడుతున్న సందర్భాలుకూడా లేకపోలేదు. అయితే కేంద్రప్రభుత్వం విదేశాలనుంచి ఈ సరుకును తెప్పించడం ఏర్పాట్లు చేస్తూ ఈ కరువును నివారిస్తున్నది. సరుకు కొనుగోలు కేసు, తెప్పించడానికేసు డబ్బు ఖర్చు అవుతుంది. విదేశాలనుంచి సరుకు తెప్పించుకునే సందర్భంలో విదేశీద్రవ్యం ఖర్చు అవుతుంది. అందువల్ల దుక్క ఇనుము కర్మాగారాలను దేశంలోనే త్వరితగతిని నెలకొల్పుకుంటే సౌలభ్యం వుంది. ఇట్లాచూస్తే రాష్ట్ర ప్రభుత్వం ఈ కర్మాగారం విషయంలో చేసుకున్న నిర్ణయము, ఏర్పాటు సముచితమని, సవ్యమైనపని అనీ తేలుతుంది.

బహుశా ఈ కర్మాగారాన్ని ఖమ్మం జిల్లాలో ఇల్లెందువద్ద నిర్మిస్తారు. సంవత్సరానికి లక్షటన్నులు ఉత్పత్తి అయ్యేట్లుగా కర్మాగారాన్ని నిర్మించాలని ఉద్దేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి డిసెంబరు 5-న శాసన పరిషత్తులో ఒకసభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పిన మాట వల్ల విశదమవుతున్నది. అంతేగాక, ఈ కర్మాగారం నిర్మాణానికి అవసరమైన కృషికూడా అప్పుడే ప్రారంభమై కొంతదూరం సాగినట్లు తెలియవస్తున్నది. ఈ విషయంలో పారిశ్రామిక అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు చేస్తున్న కృషి సఫలమై కర్మాగారం నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదనే ఆశించవచ్చు.

కర్మాగారం విషయంలో ప్రభుత్వం చక్కని విధానాన్ని అనుసరించింది; ఇట్లాగే ఇకముందు కూడా పరిశ్రమల స్థాపనకు లైసెన్సులు పుచ్చుకుని పదులుకుంటున్నవారు వుంటే అందులో అన్ని పరిశ్రమలకుకాకపోయినా, ముఖ్యమైనపరిశ్రమలనైనా, ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి సంస్థద్వారా స్థాపింపచేసి, రాష్ట్రములో ఎక్కువ పరిశ్రమలు ఏర్పడేట్లు చూడగలిగితే, అందువల్ల రాష్ట్రం అభివృద్ధికేగాక నిరుద్యోగ నివారణకు, అనుకూలమైన వాతావరణం, మనస్తత్వం ఏర్పడడానికి దోహదం కిలుగుతుంది.

రైతులనుండి ధాన్యం కొనుగోలు

సహకార విక్రయ సంఘాల ప్రతినిధుల చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 8: రైతులనుండి ధాన్యం కొనుగోలు సమస్యలను చర్చించడానికి నిన్న గాంధీభవన్‌లో సహకార విక్రయసంస్థల ప్రతినిధులు సమావేశమయ్యారు.

వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, సహకారశాఖామంత్రి శ్రీ తోట రామస్వామి, ఫుడ్స్ అండ్ సప్లయిస్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, సహకార విక్రయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా అమ్మజాపిన ధాన్యమును కొనేటట్లు అధికారులకు ఆజ్ఞలు జారీ చేశారు. అవసరమైన సదుపాయము సమకూర్చుతే సంస్థలు ధరలకు ధాన్యంకొని ప్రభుత్వానికి సప్లయి చేస్తామని చెప్పారు. గిడ్డంగుల కొరతమగుర్తించి గూడా చర్చించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికలు

రెండు చోట్ల కాంగ్రెస్ విజయం

కలకత్తా, డిశంబర్ 7: పశ్చిమ బెంగాల్ శాసనసభకు జరిగిన మూడు ఉప ఎన్నికలలోను రెండు ఎన్నికలలో కాంగ్రెస్ విజయం పొందింది. మూడోచోట ఓడిపోయింది.

ఈ ఉప ఎన్నికలు ఫరక్కా, కానింగ్, పాప్పరి నియోజకవర్గాలలో జరిగాయి. ఇందులో కానింగ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓడిపోయింది.

పతాక దినోత్సవాలు

న్యూఢిల్లీ, డిశంబరు 7: నేడు దేశమంతటా పతాక దినోత్సవాలు జరిగాయి. ఢిల్లీలో త్రివిధ సేనాధిపతులు భార్యలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రులు కోటు లకు పై పతకాలను గ్రుచ్చారు. ఈ సంవత్సరం 1 కోటి 20 లక్షల మామూలు పతకాలు, 2 లక్షలు కార్డులకు కట్టే పతకాలు జారీ అయినవి.

రైస్ మిల్లుల దిగుమతి

శ్రీ ఈదర లక్ష్మీనారాయణ

రద్దయినాడు భారతదేశము ఎదుర్కొంటున్న గడ్డుసమస్యల్లో మిక్కిలిగడ్డు సమస్య. ఆహార సమస్యనాసమయము తనకుతాను సమకూర్చుకొని పరిస్థితిని అధిగమించుటకోసం ముఖ్యమైనది (1) ఆహారము, (2) వస్త్రము. మూడు ప్రణాళికలు పూర్తి అయినప్పటికిని ఆహారం విషయంలో భారతదేశము స్వయంసమృద్ధి సాధించలేకపోయింది. దీనికి కారణాలు పరిశీలించటము ఈ వ్యాస ముఖ్యోద్దేశము కాదు.

ఆహారం విషయంలో స్వయం సమృద్ధి సాధించడానికి ముందు మనకున్న ఆహారం పూర్తి కాకుండా మూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. అందుకుగాను కేంద్ర ప్రభుత్వ పరిశీలన చేసి, ధాన్యాని బియ్యంగా మార్చుటంలో మనం చాలా నష్టపడుతున్నామని, అందుకు మనకును యంత్రాంగం సరిపోనిది కాదని, కాబట్టి విదేశాలనుండి రైసుమిల్లులు దిగుమతి చేసుకోవాలని ప్రకటించింది. వెంటనే ప్రతినిధివర్గాన్ని పరదేశాలకు ప్రయాణం కట్టించింది. దాదాపు రెండువేల మిల్లులు దిగుమతి చెయాలని సంకల్పించింది. రెండువేల మిల్లులు తెప్పించాలంటే మనకు ఎంతో విదేశీద్రవ్యం కావలసి ఉంటుంది. ఆహారం ముఖ్యము కాబట్టి విదేశీ ద్రవ్యము ఖర్చు చెయుటకు ఎవరికి అభ్యంతరము ఉండదు. కాని, ఈ సందర్భములో గమనించవలసిన ముఖ్య విషయములు చాలాఉన్నవి. వాటిని పరిశీలనార్థము ప్రజల యెదుట ఉంచుచున్నాను.

ప్రభుత్వమువారు ప్రకటించిన లెక్కల ప్రకారం ప్రస్తుతం మనకున్న రైసుమిల్లులో దిగుబడి 20,000 టన్నుల ధాన్యానికి 11,600 టన్నుల బియ్యం వస్తుండగా, క్రొత్తగా విదేశాల నుండి తెప్పించే మిల్లులో 20,000 వేల టన్నులకు 13,200 టన్నుల బియ్యము దిగుబడి రాగలదని, ఈవిధంగా ఇరవైవేల టన్నులకు ఒక పెయ్యి ఆరువందల టన్నుల బియ్యము దిగుబడి అదనముగా వచ్చి మన లోటు కొరత తీర్చుటలో ఉపకరించగలదని ప్రభుత్వమువారు ప్రకటించియున్నారు. ప్రభుత్వంవారు యిచ్చిన లెక్కల ప్రకారం ప్రస్తుతం మనకున్న మిల్లులలోని దిగుబడి 58 అని క్రొత్తగా దిగుమతిచేసే మిల్లుల దిగుబడి 66% అని తేలుచున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న మిల్లులలోని దిగుబడి 68% నుండి 70% దాకా వస్తుంది. ఈవిధంగా ఇవ్వకపోతే లాభం కలదని చెప్పుచున్నారు.

రైసుమిల్లుకు యంత్రాలు

మిల్లు నడుపుటకు కావలసిన యంత్రాలు 1 బాయిలర్స్, 2 ఆయిల్ ఇంజన్స్ 3 ఎలక్ట్రిక్ మోటార్స్. ఈ మూడు పరికరాలతోనేతోనైనా మిల్లు నడుపవచ్చు. కాని, ఎప్పుడుబియ్యమునకు బాయిలర్స్ తప్పని సరిగా ఉండాలి.

ధాన్యాని బియ్యంగా మార్చే యంత్రాన్ని షెల్లర్ అంటారు. ఇది తిరుగలి గా ఉంటుంది. తిరుగలిలో క్రింది భాగము కదలకుండా ఉంటుంది. పై చక్రం తిరుగుతూ ఉంటుంది. కాని షెల్లర్‌లో పైరాయి కదలకుండా ఉంటుంది. క్రింది రాయి తిరుగుతూ ఉంటుంది. ధాన్యాని విసరటానికి షెల్లర్ రాళ్లకు ఎమెరీ ఉపయోగిస్తారు. ఈ ఎమెరీ మాత్రం ఇంతవరకు విదేశాల నుండి వస్తుంది. షెల్లర్ రాళ్లు బీదుతో పోత పోస్తారు. ఇవి మనదేశంలోనే తయారవుచున్నవి.

ఈ షెల్లర్ రాళ్లకు బదులు రబ్బర్ రోల్స్ ఉపయోగించవచ్చు. కాని, వాటి అరుగుదల ఖర్చు బాగా గా ఉంటుంది. దిగుబడిలో పెద్దగా లేదా ఉండదు. ఈమధ్య జపాన్ నుండి "జ్యాకో" అనే రబ్బర్ రోల్స్ గల మిల్లులు తెప్పించి పనిచేసి చూశారు. వాటివలన ఖర్చు ఎక్కువ ఫలితం తక్కువగా ఉండటంవలన వాటిని తీసివేయడం కూడా జరిగింది. "జ్యాకో"లో దాన్యం నుండి మట్టిని వేరుచేసే జల్లెడ బిగించలేదు. దీనికి కారణం ఇతర దేశాల్లో పరికోత, నూర్పిడి పనిముట్లు యంత్ర సహాయముతో జరుగును కాబట్టి ధాన్యంలో మట్టిగడ్డలు ఉండకపోవచ్చును. మనధాన్యంలో మట్టి ఉంటుంది. దాన్ని వేరు చెయుటానికి మన మిల్లులలో ధాన్యపు జల్లెడ ఉంటుంది. అది మట్టిని వేరు చెస్తుంది. షెల్లర్‌లో విసిరిన బియ్యాన్ని మరుడి బియ్యము అంటారు. ఈ మరుడి బియ్యము 75% వస్తుంది.

మరుడి బియ్యాన్ని పాలిష్ చెయుటకు హల్లర్ ఉపయోగిస్తారు. బియ్యాన్ని తెల్లగా పాలిష్ చెయ్యటానికి హల్లర్ అనే యంత్రంలో మూడుసార్లు పోస్తారు. కొంతమంది రెండు సార్లు పోసి పాలిష్ చెస్తారు. 'హల్లర్'కు కావలసిన సామానంతా మన దేశంలోనే తయారవుతూ ఉంది. 'హల్లర్'కు రోల్స్, గాడి పట్టలు, హల్లర్ కత్తులు టాడ్ పట్టీలాలు కావలసి ఉంటవి. మరుడి బియ్యాన్ని పాలిష్ చెయుటానికి 'కోన్' అనే మరొక యంత్రం కూడా ఉంది. "కోన్"కు "ఎమెరీ" వేస్తారు. రబ్బరు—ఎమెరి వేసిన రోలర్ సహాయ బియ్యానికి పాలిష్ వస్తుంది. అలాగే తీసిన హల్లర్‌లో కంటే నూక తక్కువగా వస్తుంది. పాలిష్ బియ్యం, నూకలు కలిపి 68% నుండి 69% వరకు దిగుబడి వస్తుంది. విగతారి తవుడుగా మారుతుంది. ఇది మనకున్న ప్రాసెసింగ్ పద్ధతి. మరుడి బియ్యాన్ని ఉప్పుడి ఉన్నట్లుగా తవుడు పోకుండా ఏదైనా కెమికల్ ప్రాసెస్ ద్వారా తెల్లగా చెయగలిగితే బియ్యం దిగుబడి బాగా రావచ్చు. ఇలాంటి అవకాశం ఉన్నదో లేదో ఇది సంశయం. అన్నతో బాటే తెలియదు. కెమికల్ ప్రాసెస్ సంభవం ఎట్లా పక్షంలో దిగుబడి 7% అదనంగా పెరగటానికి అవకాశము ఉంది.

మనకు తెలిసినంతవరకు రైసుమిల్లుకు కావలసిన పరికరాలన్నీ ఇండియాలోనే తయారవుతూ ఉన్నవి. దేనికి మనం విదేశాలమీద ఆధారపడవలసిన పనిలేదు.

ప్రభుత్వం తెప్పించే మిల్లులలో 66% దిగుబడి ఉద్యోగ పక్షంలో ఇంత విదేశీ మారకం ఖర్చు ఎందుకో బోధపడకుండా ఉంది. ప్రభుత్వంవారు తెప్పించే మిల్లులు రబ్బరు రోలర్స్ కలవని తెలుస్తూఉంది. రబ్బరు రోలర్స్ అనుభవాన్ని నేను పైన వివరించి ఉన్నాను.

కేంద్ర ప్రభుత్వంవారు ఆంధ్రప్రదేశ్‌లోని రైసుమిల్లులను పరిశీలించి వారి అనుభవాన్ని పరిగణనకు తీసుకొని లెక్కలు మన స్వయంచేసి ఈ రంగంలో అనుభవం గలిగిన మిల్లర్స్‌ను, ఇంజనీర్లను విదేశాలకు పంపితే ప్రయోజనం ఉండగలదని మనం విదేశాలనుండి రైసుమిల్లులు దిగుమతి చెసుకోవాలో లేదో పూర్తిగా పరిశీలనచేసి ప్రభుత్వానికి తెలియజేయగలరని మనవిచెస్తున్నాను.

అంతర్ రాష్ట్ర బస్సు సర్వీసుపై మద్రాసు ముఖ్యమంత్రి హామీ

రవాణామంత్రి గురుమూర్తి వివరణ: మద్రాసు బస్సులను ఆపుజేసిన కారణాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 7: అంతర్రాష్ట్రీయ బస్సుల వ్యవహారంలో ఏకముఖ ఎన్ను వసూలు విషయంలో మంత్రుల స్థాయిలోను, మద్రాసునుంచి రావలసిన బకాయిల విషయంలో అధికార స్థాయిలోను సమాలోచనలు జరిపి పరిష్కారం చేసుకోవచ్చునని మద్రాసు ముఖ్యమంత్రి ఆంధ్ర ముఖ్యమంత్రికి క్రితం నెల 16 న వ్రాశారనీ తేదీ గూర్చి ఆ రవాణామంత్రి బాబుకు ఎదురుచూస్తున్నామని రవాణామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇవాళ శాసన పరిషత్తులో చెప్పారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. మూడు మాసాలు ఆంధ్రకు రు. 55 వేల వరకు రావలసి వున్నదని బకాయిలు పడిగా వున్నవని రవాణా మంత్రి చెప్పారు. ఈ సందర్భంలోనే ఈ జూలై 30 న మద్రాసు బస్సులు ఆపు చేయబడినవని మనకు రావలసిన బకాయిల గురించి మద్రాసు ముఖ్యమంత్రి పరిశీలిస్తామని ఇచ్చిన హామీపై వదలబడినవని రవాణామంత్రి వెల్లడించారు. నాలుగు దక్షిణ రాష్ట్రాల రవాణా మంత్రుల సమావేశం జరిగినపుడు ఈ సమస్య చర్చింపబడి పరిష్కరింపబడునని తెలిపారు.

1963 ఆంధ్ర మోటారు వాహనాల చట్టం ప్రకారం మద్రాసు ప్రభుత్వం 1964 సెప్టెంబరు అంతానికి ఆంధ్ర ప్రదేశ్‌కు కట్టవలసిన లక్షిరవన్ను బస్సులపై కట్టమని నోటీసు ఇచ్చినా, కట్టనందువల్ల బస్సులు ఆపుచేయబడినవని మంత్రి చెప్పారు.

శ్రీ కూర్మం గ్రామంలో కాల్య చిరరవున్న చవిటి భూములకు వస్త్రరేట్లు మినహాయింపు గూర్చి కలెక్టరు నివేదిక ప్రభుత్వానికి అందిన దని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని సాధ్యమైనంత త్వరలో చర్య తీసుకుంటారని రవాణా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శ్రీ కూర్మా చార్యులు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

హుజూరునగరు తాలూకాలో 60 నుంచి 64 వరకు మొదళ్ళరున్నచెట్టు యజమానులకు ప్రభుత్వం ఇవ్వలేదని నల్లగొండ జిల్లా కలెక్టరు దాన్ని ఇచ్చే విషయంపై చర్య తీసుకుంటున్నారని శ్రీ ప్రసాదరావు ప్రశ్నకు జదులాగా చెప్పారు.

సీలేరు ప్రాజక్టు క్రింద ఈ జూన్, జూలై మాసాలలో 70 మంది పనివాళ్ళను తీసివేయలేదని పబ్లిక్‌వర్క్స్‌మంత్రి శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. ఆజేంద్రనగరు పంచాయతీసమితిలోని అభివృద్ధిగ్రామ గృహనిర్మాణ సహకారసంఘానికి పంచాయతీ రాజ్యమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య శ్రీ వి. వి. రఘువారికి తెలియజేశారు.

అటవీమంత్రి శ్రీ ఎ బలరామి రెడ్డి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యకు బదులుగా రాష్ట్రంలో లోటుప్రాంతాలకు మిగులు ప్రాంతాలనుంచి ఆహారధాన్యాలు సంపాదిస్తున్నామని క్రొత్తపంట రావడంతో పరిస్థితి మెరుగుపడగలదని చెప్పారు. 1963-64 లో 70 లక్షల టన్నులు ఆహారధాన్యాలు రాష్ట్రంలో ఉత్పత్తిఅయినవని, 66 లక్షల టన్నులు అవసరమయితే 55206 టన్నుల ధాన్యం. 22955 టన్నులబియ్యం ఉత్పత్తి దారులవద్ద వ్యాపారస్థులవద్ద నవంబరు 15 న వున్నవని మంత్రి చెప్పారు. చిన్న వ్యాపారస్థులదగ్గర వున్నవి లెక్కలోకి తీసుకోలేదని 63-64 లో 37 లక్షల టన్నుల బియ్యం రాష్ట్రంలో అవసరమని అంచనావేశారని అన్నారు.

దక్షిణరైల్వే పి. ఆర్. ఓ

మద్రాస్, డిసెంబరు 7: శ్రీ కె. యల్. స్వామి డిసెంబరు 5 న దక్షిణరైల్వే పి. ఆర్: ఓ గా చార్జి తీసుకున్నారు.

మద్రాస్ కొత్త షరీఫ్

మద్రాస్, డిసెంబర్ 7: ఇండియా పేమెంట్స్ కిమిటెడ్ శ్రీ టి. ఎస్ నారాయణ స్వామిని 1964-65 కు మద్రాస్ షరీఫ్‌గా నియమించారు.

పాక్‌చే మరో ఇరవై సరిహద్దు అతిక్రమణలు

భారత్ ఫిర్యాదులు

జమ్మూ, డిశంబరు 8: పాకిస్తాన్ మరో ఇరవైసార్లు జమ్మూ-కాశ్మీరు యుద్ధవిరమణ సరిహద్దును దాటి వచ్చినట్టు గత నాలుగు రోజుల్లో భారత సైన్యం సమితి పరిశీలకులకు ఫిర్యాదులు చేసిందని రక్షణ మంత్రిత్వశాఖ విన్న ఇక్కడ ప్రకటించింది.

శనివారంనాడు పదిమంది పాకిస్తానీ సైనికులు, సాయుధ పాకిస్తానీ పౌరులు యుద్ధ విరమణ సరిహద్దునుదాటి జమ్మూ ప్రాంతంలోని మెంధార్‌కు దక్షిణంగా దాదాపు 4½ మైళ్లదూరం వరకు భారత సరిహద్దులోనికి చొచ్చుకుని వచ్చారు. ఒండ్‌రుంపై కాల్పులు జరుపుకోవటంతో ఒక పాకిస్తానీ మరణించాడు మిగతా వారు తమ ప్రాంతంలోకి వారి పోయారు.

గురువారంనాడు పూంచ్‌కు వాయువ్యంగా మూడు మైళ్లదూరంలో జరిగిన సరిహద్దు సంఘర్షణలో ఒక రజాకార్ మరణించాడు.

అంతా అవినీతిమయం అనే ధోరణి అనుచితం

రాజ్యసభలో అవినీతి నిర్మూలన సవరణబిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 7: అంతా అవినీతిమయం అన్నధోరణిలో మాట్లాడటం అనుచితమనీ, ప్రతిరంగంలోనూ నిజాయితీ పరులు ఎంతోమంది వున్నారన్నది. విస్మరించరాదని శ్రీ జి. ఎస్. పాఠక్ (కాం) నేడు రాజ్యసభలో అవినీతి వ్యతిరేక చట్టాల (సవరణ) బిల్లుపై మాట్లాడుతూ అన్నారు.

బిల్లును సమర్థిస్తూ శ్రీ పాఠక్ ఉన్నత స్థానాలలో ఉన్న వ్యక్తులపై రాజకీయాది అనేక కార్యక్రమాలతో ఆధార రహితమైన ఆరోపణలు చేయటం జరుగుతోందన్నారు. అయితే ఆరోపణలు బుజువైన సందర్భాలలో ఎక్కువ తక్కువ హోదాలు గణించకుండ వేరన్నులను గట్టిగా శిక్షించాలని ఆయన అన్నారు. నిందితులు రవాన్య విచారణ కోరే అవకాశం ఇస్తూ బిల్లులోవున్న నిబంధనను తొలగించాలనీ, ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన అవినీతివ్యవహారాలు సూచించేందుకు 'ఓంబడ్స్‌మన్'ను ఏర్పాటుచేయాలని కూడా అడుగన్నారు.

శ్రీ భూపేశ్‌గుప్త, రాజకీయాధికారాన్ని కాంగ్రెస్‌గుత్తకు తీసుకోవటం, కాంగ్రెస్‌మంత్రులు అర్థికరంగంలో గుత్త అధికారంగల వారితో సంబంధాలు కలిగివుండటమే అవినీతికి ప్రధాన ఆధారాలున్నారు. మంత్రుల తనయులు, బంధువులు స్వతహాగా అర్హులయితే తప్ప పెద్ద పెద్ద వ్యాపారవాణిజ్యసంస్థలలో నిర్వాహక పదవులు నహించే వీలు వుండరాదు. అట్టి పదవులలో వున్నవారి యోగ్యతలేమిటో ప్రజలకు తెలియాలి. ప్రభుత్వోద్యోగులతోద్యోగం నుంచి రిటైరైన వారినిపెద్ద వ్యాపారసంస్థలలో ఉద్యోగంలో చేయనీయరాదు. మంత్రులు పర్యటన లనుసరించి పెద్ద వ్యాపారస్థుల అతిథ్యాలు, సన్మానాలు స్వీకరించరాదు. అని శ్రీ గుప్త అన్నారు.

ఆచార్య ముకర్జీ బిరోలాల్ (సం. సో. పా.) పదవుడ్యోగుల విషయంలోనే కాక ఉన్నతోద్యోగులు, పెద్ద వ్యాపారస్థులు, మంత్రులు మొదలైనవారిలో పున్న అక్రమాలనికూడా నిర్మూలించేందుకు ప్రభుత్వం పూనుకోవాలన్నారు.

మంత్రులకు ప్రవర్తనా నియమావళి ఏర్పాటు చేశామన్నారు. కాని అది ఈ సభ ముందుకు రాలేదు. పోనీ, దానిపై సభ్యులు అభిప్రాయాలు వెల్లడించే వీలువుండేది.

ఒరిస్సా మంత్రులు మాజీ మంత్రులపై అరోపణలగురించి విచారణ జరిపి పారదర్శకమైన దానిపై ప్రభుత్వం శీఘ్రమే పర్యవసానంతోనాలేకపోతే లక్కిడి పరిస్థితి బాగుపడదు, శ్రీ కుంభదాస్ అర్యాపై కొన్ని ఆరోపణలగురించి విచారణ జరిపించాలనీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కోరారు. కాని దేశీయ వ్యవహారాలమంత్రి నిరాకరించారు. ఇప్పుడు శ్రీ అర్యమంత్రి అయి కూర్చున్నారు' అని శ్రీ లాల్ అన్నారు.

శ్రీ నందకిశోర్‌దాస్ (కాం) ఒరిస్సా మంత్రులు, మాజీమంత్రులపై దర్యాప్తు గురించి నిర్ణయం అవసరం కావటంవల్ల ఆ రాష్ట్రంలో వాతావరణం కలుషితమవుతున్నదనీ, అవసమ్మకాలనూ, అనుమానాలనూ తొలగించేందుకు వెంటనే చర్య తీసుకోవాలనీ అన్నారు.

శ్రీ ఎ. డి. తుజి (స్వ) నిందితులు రవాన్య విచారణను కోరుకొనే అవకాశం పుండరాదనీ, రాజకీయజీవితంలో పున్నవారి దుశ్చర్యలకు పూర్తి ప్రచారం పుండాలనీ అన్నారు.

కిప్పిలి బి. డి. ఒ. వైఖరిపై దర్యాప్తు

మంత్రి హామీ

హైదరాబాదు, డిసెంబర్ 7: ఒక బ్లాక్ అభివృద్ధి అధికారి విషయంలో శ్రీ బి పారి అప్పుడురెడ్డి తెచ్చిన హక్కుల తీర్మానాన్ని హక్కుల సంఘానికి నివేదించాలా వద్దా అన్న విషయమై ఆదివారం తీర్పును 9 వ తేదీన ఇస్తామని సభాపతి శ్రీ సుబ్బారెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు.

కిప్పిలి పంచాయతీ సమితి బి. డి. ఒ. వైఖరి గురించి "ఇది శాసనసభ శాసనంకాదు' అని ఆయన అన్నమాటలు గురించి శ్రీ పారి అప్పుడు వివరాలను తెలిపాక సభాపతి అలా చెప్పారు, ప్రతిపక్ష సభ్యులయిన శ్రీ పారి అప్పుడు మూసివేయబడిన ఒక పాఠశాలను తెరిగి తెరవాలని డి. ఇ. ఒ. ఉత్తర్వుచేసినా ఆ బి. డి. ఒ. దానిని తెరవలేదని చెప్పారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇది ఖచ్చితంగా సభా హక్కులకు భంగమే నన్నారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇది సభనే అవమానించడంగా పేర్కొన్నారు.

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య సభపారికి పూర్తి సమాచారం అందచేయడమేగాక ఆ ఉద్యోగిపై అవసరమయిన చర్యను కూడా తీసుకోగలమని హామీనిచ్చారు. సభాపతి ఇది మంత్రి చర్య తీసుకోవాల్సిన విషయం కాదని, సభాహక్కులకు సంబంధి చినదని అన్నారు.

శ్రీ యుతులు వావిలాల, పూల సుబ్బయ్య, కె. ఎల్. నరసింహారావు, రామచంద్రరావు దేశపాండేలు ప్రసంగించారు.

బియ్యంకోటా

మద్రాసు, డిశంబరు 7: వస్తుతమ సుద్రాసునగరంలో కుటుంబ కార్డులపై ఒక్కొక్క వయోజనునికి యిస్తున్న బియ్యం కోటా 2 పీటర్లకు పెంచబడుతుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ పరామర్శ

మద్రాసు, డిశంబరు 7: జనరల్ ఆస్పత్రిలో చేరిన శ్రీ కె. రామదాస్ (ఎం. ఎల్. సి.) వి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చూచి, ఆయన ఆరోగ్యాన్ని గూర్చి పరామర్శించారు.

దినపలం

9-12-1964 బుధవారం

[శకనం॥1886 మార్గశిరమాసం 18]

మేషం :
(అశ్వి, భర, కృ 1 పా)

ఈదినం నిన్నటి కంటే బాగా ఉంటుంది. వృత్తిరీత్యా పొటీలో పోటీ పాలవుతుంగి పోవచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో ముఖ్య పాత్ర నిర్వహిస్తారు. శుభకార్యాల విషయం అనుకూలమైన సంఘటనలు జరుగుచున్నవి. అశ్విని నక్షత్ర జాతకులకు ఉదయం చాలా బాగా ఉంటుంది.

వృషభం :
(కృ 2,3,4 పా, రోహిణి, మృ 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మంచిదావకాశాలు లభించకపోయినా, యిప్పటి వ్యవహారాల్లోనే తగినంత అభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంది. ప్రయాణాలవలన కొంచెం శ్రమమీద కార్యసాధన జరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. రోహిణి నక్షత్ర జాతకులకు మధ్యాహ్నం వరకు బాగా ఉండకపోవచ్చును.

మిథునం :
(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)

ఈదినం కూడా బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. వ్యాపారంలో అనవసరమైన ఆందోళనకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. రావలసిన డబ్బు అందకపోవచ్చును. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం :
(పునర్వసు 4 వ పాదం, పుష్య మి. అశ్లేష)

వృత్తి వ్యాపారాలు అనుకూలంగానే ఉన్నా యితరులను నమ్మి సొతన వ్యవహారాలు ప్రారంభించడం మంచిదికాదు. ఉద్యోగంలో పాటివారితో గౌరవం లభిస్తుంది. బంధువ్యవహారాల్లో ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి. పుష్యమీ నక్షత్ర జాతకులకు ఉదయం చాలా అనుకూలంగా ఉంటుంది.

సింహం :
(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

వృత్తి వ్యాపారాల్లో ఫలితం తక్కువైనా చేతినిండా పని మాత్రం ఉంటుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి విడిచిపెట్టడం మంచిది. రాజకీయ వ్యవహారాల్లో ఆకస్మికంగా కొన్ని మార్పులు జరగవచ్చును. పుబ్బా నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

కన్య :
(ఉత్తర 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా)

వృత్తి వ్యాపారాల్లో పైకి కనిపించే అనుకూలత అంతా నిజం కాకపోవచ్చును. మీరు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా నష్టం రావచ్చును. నూతన వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. హస్తా నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల :
(చి 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)

భారీఎత్తున చేస

జనాభా ఆధారంగా రాబడిపన్నులో వాటా

చతుర్థ ఆర్థిక సంఘానికి రాష్ట్రప్రభుత్వ మెమొరాండం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 7:

రాబడి పన్నులో కేంద్రం రాష్ట్రాలకు పంచవలసిన భాగాలను ఒక్క జనాభా ఆధారంగా మాత్రమే నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చతుర్థ ఆర్థికసంఘానికి పంపిన విజ్ఞప్తిపత్రంలో అభ్యర్థించింది.

పరిపాలనా ఖర్చులుపోను మిగిలిన మొత్తం రాబడిపన్ను మొత్తాలను రాష్ట్రాలకు అందచేయాలని విజ్ఞప్తిపత్రంలో కోరారు. ప్రస్తుతంఉన్న ఏర్పాట్లవలనుపరించి రాష్ట్రాలకు 2/3 వంతు మాత్రమే లభిస్తున్నది.

ఈ విజ్ఞప్తిపత్రం తాలూకు ప్రతిని నేటి మధ్యాహ్నం శాసనసభ్యులకు అందజేశారు.

కేంద్రం ఎక్సైజుసుంకాల తాలూకు నికరమైన మొత్తాలలో రాష్ట్రాల వాటాను 20 శాతంనుండి 50 శాతానికి పెంచాలనికూడా రాష్ట్రప్రభుత్వం కోరింది.

రైల్వే రుసుముల విషయంలో పద్ధతి ద్వారావచ్చే రాబడిని రైల్వే రుసుములవల్ల వచ్చేమొత్తం రాబడిలో (విలీనం చేయబడిన రైలు ప్రయాణికుల పన్నుతోసహా) కొంత శాతంగా నిర్ణయించాలని కోరారు. ఈ విధంగా చేస్తే ఏటేటా పెరిగే రాబడిలో రాష్ట్రాలకు తమవంతు వాటాలు లభిస్తాయి.

అమ్మకం పన్ను విషయంలో కొన్ని సరకులపై అమ్మకం పన్నును రద్దు చేసినందువల్ల రాష్ట్రాలరాబడి తెబ్బతిన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివరించింది. ఈ నష్టానికి కేంద్రం తగినవిధంగా పరిహారం కల్పించాలని సూచించింది.

విద్య, సమాచార సౌకర్యాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖల ప్రత్యేక అవసరాలు తీర్చుకోవడానికి రాష్ట్రానికి ప్రత్యేకగ్రాంటులను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలించాలని ప్రభుత్వం కోరింది.

1966-67 లో ప్రారంభమయ్యే అయిదు సంవత్సరాలలోను తెలంగాణా తాలూకాలు ఖర్చునుగూర్చి ప్రస్తావిస్తూ ప్రభుత్వం తెలిపినట్లు వచ్చేకింద మొత్తంరు 180 కోట్లు లోటు ఉంటుందని భావిస్తున్నామని తెల్పింది. అందువల్ల రాష్ట్రం కేంద్ర ప్రభుత్వంమండి ఆదాయంలో ఎక్కువ వాటాలను, సహాయగ్రాంటులరూపంలో ఎక్కువ ఆర్థిక సహాయాన్ని ఆపేక్షిస్తున్నదని తెలియచేశారు.

కేంద్రం రాష్ట్రాలకు ఆదాయంలో ఎక్కువ వాటాను యిస్తూ సహాయపడటానికి విలిచ్చే పథకాన్ని సూచించాలని కూడా ప్రభుత్వం విజ్ఞప్తిపత్రంలో కోరింది.

భద్రాద్రి ఉద్ధరణ సంఘం పద్దులు 1962 నుండి ఆడిట్ కాలేదని ఆలపాటి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశం 7: భద్రాచలం దేవాలయ ఉద్ధరణ సంఘ పద్దులు 1961 సంవత్సరంవరకూ మాత్రమే ఆడిట్ అయినవనీ, 1962 నుంచి 64 వరకు ఆడిట్‌కాలేదని నేడు శాసనసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యబదులు చెప్పారు.

ఆ సంఘం తన పద్దులను ఆడిట్‌కు ప్రతి ఏటా పెరవడంలేదనికూడా ఆయన చెప్పారు.

నిబంధనల ప్రకారం ప్రతిఏటా సంఘం పద్దులు ఆడిట్‌కావడం, పత్రికలలో ప్రకటించడం జరగవలసిఉన్నది కాదా అని శ్రీ విశ్వనాథం అడుగగా, అది నిజమేనని, అందువల్ల దృష్టి తీసుకునే విషయం పరిశీలిస్తున్నామని మంత్రి చెప్పారు.

1961 తర్వాత అనలులెఖ్ఖలు తయారు చేశారా? లేదా? అని శ్రీ టి. కె. ఆర్. శర్మ ప్రశ్నించారు.

ఆడిట్ అయిలేకదా లెఖ్ఖలు ఎంతవరకు తయారయ్యేది తెలియడానికి అని మంత్రి అన్నారు.

సరిహద్దుల్లో చైనా సైన్యాలు

చవాన్ ప్రకటన: భారత్ సన్నాహాలపై వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 7: భారత దేశంతో తూర్పుసరిహద్దులపొడుగునా 'మనమీద' చైనా దాదాపు 14-15 డివిజన్‌ల బలాన్ని పర్వతప్రాంతాలలో సన్నద్ధంచేసి కేంద్రీకరించి వున్నట్లు ప్రభుత్వానికి అందిన వర మానాన్నిబట్టి తెలుస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఆ సైన్యాన్ని ఎదుర్కొనడానికి తగిన తాహతుతో మనమూ సిద్ధంగానే వున్నామని అయన శ్రీ కామత్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

పర్వతప్రాంతాలలో పోరాటం సాగించగల 10 డివిజన్‌ల బలాన్ని భారతప్రభుత్వం సన్నద్ధం చేయబడినాయని శ్రీ పాండ వేసిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ పేర్కొన్నారు. ఇంకో మూడు ఇటువంటి డివిజన్‌ల సిద్ధంచేయబడుతున్నదనీ, 1965 మార్చి నాటికల్లా ఇవికూడా సిద్ధం అవుతాయనీ అయన వెల్లడిచేశారు.

తర్వాత మిగిలిన వాట్లు డివిజన్‌ల బలం సిద్ధం చేయబడుతుంది అన్నారు.

ఈ పర్వత సైన్యాలకు ఆయుధాదికమైన పరికరాలను సమకూర్చడంలో కొంత లోపం వున్నదనీ, ఆ లోపాన్ని భర్తీ చేయడానికి దేశంలో రక్షణ ఉత్పత్తి ఎక్కువ చేయబడుతున్నదనీ, విదేశాలనుంచి గూడా ఆ ఆయుధాదిక పరికరాలను సేకరించడానికి కృషి జరుగుతున్నదనీ ఆయన వివరం చేశారు.

మొదట పర్వత సైన్యాలకు గూడా శిక్షణ మొదలైనదనీ సమకూర్చబడుతున్నట్లు శ్రీ చవాన్ పేర్కొన్నారు.

సరిహద్దుల్లో చైనా అంతపెద్ద ఎత్తున సైన్యాలను సమీకరించగా భారతదేశం పర్వత సైన్యాల పునర్వ్యవస్థీకరణం విషయంలో ఇంత 'మందగొడి'గా ఎందుకు పనిచేస్తున్నదని శ్రీ హేంబారువు ప్రశ్నించారు.

అందుకు సమాధానం ఇస్తూ — ఇందులో మందగొడితనం అంటూ ఏమీలేదని — శ్రీ చవాన్ వివరం చేశారు. ఏమన్నా ఆలస్యం జరిగితే అది విదేశాలనుంచి పరికరాలు సంపాయించుకొనవలసి వున్నందువల్లను తెప్పించుకోవలసి వున్నందువల్లను జరిగి ఉండవుండవచ్చునని, అట్లాగే ఈ ఆయుధాలతో శిక్షణ ఇవ్వవలసి వుండటంకూడా ఇందుకు ఇంకో కారణమని అయన అన్నారు.

పర్వత సైన్యాలలోపికి మనుష్యులకు కొండల వరకు పర్వత ప్రాంతాలలోని రాష్ట్రాలనుంచే తీసుకొనడం జరిగిందని శ్రీ హనుమంతయ్య ప్రశ్నకు సమాధానంగా రక్షణమంత్రి తెలియజెప్పారు.

'వాపే' ఒప్పందంక్రింద అమెరికానుంచి రావలసివున్న ఆయుధపరికరాలలో 100 కి 80 వంతులు అప్పుడే మనకు అందజేయబడినట్లు గూడా రక్షణమంత్రి తెలియజేశారు.

ఆయూబ్‌పై మిస్ జిన్నా విసుర్లు

కరాచీ, డిశంబర్ 7: ఇప్పటి అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ కంటే పాకిస్తాన్ పాత రాజకీయవేత్తలు వెయ్యిరెట్లు నయం అని ఆయూబ్‌ఖాన్, ఆయన అనుచరులతుమట్లే వారు తమ సంపదలను, ఆస్తులను పెంచుకోలేదని మిస్ జిన్నా మొన్న శనివారంనాడు ముల్తాన్‌లో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

"అధ్యక్ష అభ్యర్థి" చేతకానితనంవల్ల, అనుకూలతవల్ల పాకిస్తాన్ తనకు ఏకైక మిత్రమైన అమెరికా స్నేహాన్నికూడా పోగొట్టుకున్నదనీ, ఇప్పుడు ఏకాకి అయిపోయిందనీ గూడా ఆమె అన్నారు.

ఇప్పుడు అమెరికా భారతదేశంవద్దనివేరి, అదేశానికి బ్రహ్మాండమైన సహాయాన్ని చేకూరుస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

పాకిస్తాన్ విప్లవం తర్వాత ఆయూబ్‌ఖాన్ మీద తీవ్రమైన ఆరోపణలు వచ్చాయనీ, అప్పుడు అతడు బర్తరఫు చేయబడటానికి అంతా సిద్ధంకాగా, ఎవరో పెద్దమనిషివచ్చి భాయిదే ఆజాం (జిన్నా) పద్దమొరపెట్టుకున్నారనీ, అప్పుడు భాయిదే ఆజాం దయదాల్చి అతనిని తూర్పు పాకిస్తాన్‌కు పంపించారనీ మిస్ జిన్నా ఈ సందర్భంలో ఆరోపించారు.



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈనెల 8-వతేదీన 'అమర్‌ఖాన్'లో నురతున్-నబి ఉత్సవాలకు ప్రారంభోత్సవం గావించారు.

మంత్రులపై ఆరోపణలు ఋజువు చేయలేకపోతే రాజీనామా

అనుబంధపద్దుపై చర్చలో వావిలాల సూచన: హైకోర్టు జడ్జిచే దర్యాప్తుకు సిద్ధమేనని చెన్నారెడ్డి జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 7: రాష్ట్ర మంత్రులపై ఆరోపణలు పునరుద్ఘాటిస్తూ వీటిగురించి విచారణ చేసేందుకు ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు శాసనసభలో సూచించారు.

అనుబంధపద్దులపై చర్చలో మాట్లాడుతూ శ్రీ వావిలాల ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దీనికి అధ్యక్షులుగా చేయాలని కోరారు. తమ ఆరోపణలను ఆనంతరం ఎదుట ఋజువుచేయగలమని స్పష్టంచేశారు. 'కైరాన్ వ్యవహారం' వంటివి ఇక్కడకూడా బయటపడగలనన్నారు. ఆరోపణలను ఋజువు చేయలేకపోతే తమ స్థానానికి రాజీనామా సమర్పించగలమని చెప్పారు.

చర్చలో పలువురు సభ్యులు పంచాయతీ రాజ్య పథకం అమలుజరుగుతున్న తీరును గట్టిగా విమర్శించారు.

శాసనసభ నేడు అనుబంధపద్దుల మొత్తం రు 152792200 లపై పరిశీలన ప్రారంభించింది. ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి ఈ పద్దులను ప్రతిపాదిస్తూ వీటిలో రు 13 కోట్ల 90 లక్షలు అభివృద్ధి పథకాలకు సంబంధించినవన్నారు. ఆడిటర్ జనరల్ సలహా ప్రకారం కొన్ని సర్దుబాట్లను ప్రభుత్వం చేయవలసివచ్చిందని తెలిపారు. ఇదే రు 46 లక్షలవరకు పెరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం ఇటీవల రూపొందించిన ఆహారవిధానం అమలుకు ఆదనపు సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం రు 50 లక్షలు ఖర్చు చేయవలసి వచ్చిందని చెప్పారు.

361 కోత తీర్మానాలను సభ్యులు ప్రతిపాదించారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ వంకా సత్యనారాయణ పశ్చిమగోదావరిజిల్లా క్రయ విక్రయ సమాఖ్య వ్యవహారాల నిర్వహణలో అవకతవకలున్నాయంటూ తీవ్రంగా విమర్శించారు. సమాచారశాఖలో రు 1 లక్ష "దుర్వినియోగం" గురించి దర్యాప్తు జరగాలన్నారు. శ్రీ మండవ పిచ్చయ్య (కమ్యూ) వ్యవసాయకూలీల స్థితి దుర్భరంగా వున్నదనీ వారికి రూపాయకు రెండు శేరుల బియ్యంలభించేటట్లు చూడాలనీ కనీసవేతనాలనిర్ణయించాలనీ కోరారు. శ్రీ బి. వి. ఎల్. నారాయణ, శ్రీ కె. రాఘవులు పంచాయతీరాజ్యం తీరును విమర్శించారు. సహకారోద్యమం దోపిడిముఠాల వ్యవహారంగా వున్నదని శ్రీ నారాయణ అన్నారు. శ్రీ ఎం. రామగోపాలరెడ్డి నిజాం చక్కెర ఫ్యాక్టరీ ఉత్పత్తి తగ్గడం కారణాలను తుణ్ణంగా విచారించాలని కోరారు. గృహనిర్మాణ మండలి చేస్తున్న ఇండ్ల కేటాయింపులను శ్రీరామచంద్రరావు దేశపాండే విమర్శించారు. అంధ్రులకే ప్రాముఖ్యం ఇవ్వబడుతోందన్నారు. రవీంద్ర భారతిని ఎయిర్ కండిషన్ చేయడం నిరసించారు. శ్రీ చిన అప్పలనాయుడు ఇరిగేషన్ పనులకు గ్రాంట్లు ఈ వెలరోజే కేటాయించాలని కోరారు. విశాఖజిల్లాలో చిన్న నీటివనరుల నిర్మాణం త్వరగా సాగించాలన్నారు. శ్రీ పేట బాపయ్య మాట్లాడుతూ తిరువూరులాలూకాలో వర్షాలవల్ల నివారీత నష్టాలు సంభవించినవని, బాధితులకు సహాయం చేయాలని కోరారు. తాలూకాలో భూమిశిస్తు మాఫీ ఇవ్వాలని కోరారు. శ్రీ టి. కె. ఆర్. శర్మ రోజువారీ సరిపాలనలో రాజకీయమయిన జోడింపులకు తావివ్వడం జరుగుతోందని ఆరోపించారు. ఉపాధ్యాయులను ఏడాది మధ్యలో అక్రమంగా బదిలీలు చేసి విద్యార్థులకు కూడా ఇబ్బందులు కలిగిస్తున్నారనీ అన్నారు. కర్నూలులో నీటి నష్టాలు, మురుగు పారుదల, పథకాలను వెంటనే అమలుచేయాలని కోరారు. ముఖ్య పట్టణాలలో జే పూ నీ లేఖనింగు ప్రవేశపెట్టాలన్నారు.

శ్రీ తరిమెల నాగిరెడ్డి (కమ్యూ-అతివాద) చేపలు, గుడ్లు, ఉత్పత్తి పెంచడానికి పుద్దే శించబడిన కార్యక్రమాన్ని తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయోత్పత్తికి ఇతర కార్యక్రమాలకంటె అధిక ప్రాముఖ్యం ఇవ్వాలన్నారు. ముఖ్యపట్టణాలలో జేపూచీ లేఖనింగు ప్రవేశపెట్టాలని కోరారు. ఏదయినా ప్రయివేటు కంపెనీకి ఋణాన్ని మంజూరు చేయదలచితే ప్రభుత్వం దాని తాలూకు వివరాలు ముందుగా తెలుపాలని సూచించారు. శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ-మితవాద) చర్చను ముగిస్తూ ఆసలు ఈ బడ్జెట్ పద్దతే అన్నారు. చివ్వనీటివనర్ల పథకాల గురించి శ్రద్ధ వహించలేక పోయిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. వరంగల్లు జైలులో ఒక ఖైదీ మరణంపై దర్యాప్తు జరగాలని కోరారు.

చర్చకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆహారోత్పత్తి పట్ల ప్రభుత్వం తన దృష్టిని బాగా కేంద్రీకరించలేదన్న ఆరోపణలను ఖండించారు. మొదటబడ్జెట్లో రైతులకు ఆయిల్ ఇంజన్లకుగాను రు. 18 లక్షలు కేటాయించారు కాని అనుబంధపద్దులలో రు 1 కోటి ప్రత్యేకించారు. అలాగే తుంగభద్ర ఎగువకాల్వకు కేటాయింపుపెంచాం కేంద్రంకూడా రు 1 కోటి ఆర్థిక సహాయం ఇవ్వడానికి అంగీకరించింది. నాగార్జునసాగరు ప్రాజక్టును కేంద్రమే నిర్వహించాలన్న రాష్ట్రప్రభుత్వ కోర్కె ఆమోదింపబడగలదని ఆశిస్తున్నాను."

"మంత్రులపై ఆరోపణలను హైకోర్టు న్యాయమూర్తిచే దర్యాప్తు చేయించడానికి ముఖ్యమంత్రి అంగీకరించే వున్నారు. కాని ఇప్పుడు శ్రీ వావిలాల హైకోర్టుపదలి సుప్రీంకోర్టుకు వెడుతున్నారు. అయినా ఈ సమస్యపై ఇక నేను ఏమి చెప్పదలచలేదు. ముఖ్యమంత్రి ఇద్దరికే స్పష్టం చేసివున్నారు."

మంత్రి సమాధానం పిదప సభవారు కోత తీర్మానాలను నిరాకరించి అనుబంధ పద్దులను ఆమోదించారు.

లండన్ బ్యాంకులోని హైదరాబాదు నిధులు భారత్, పాకిస్తాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం

న్యూఢిల్లీ, డిశంబరు 7: లండన్‌లోని వెస్టు మినిస్టర్ బ్యాంకులోఉన్న హైదరాబాదు ప్రభుత్వనిధులను వరుసగా 60 : 40 నిష్పత్తిలో తీసుకోవటానికి భారత్, పాకిస్తాన్ తాత్కాలికంగా అంగీకరించాయి.

ఈవిషయాన్ని నేడు లోక్‌సభలో విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ తెలియచేశారు. ఈ డబ్బు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి ఉపయోగింపబడుతుందని ఆమె చెప్పారు.

అనుబంధపద్దులు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, డిశంబర్ 7: శాసనసభ నేడు 15 కోట్ల 27 లక్షల రూపాయల పైచిలుకు మొత్తానికి ఆర్థికమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రతిపాదించిన అనుబంధపు పద్దులను ఆమోదించింది.

ప్రతికూలపక్షస్థులు ప్రతిపాదించిన 'కోత'లన్నీ తిరస్కరింపబడినాయి. నిమ్మట సభ రేపటికి వాయిదాపడింది.

భారతయుద్ధఖైదీలకు చైనాలో 'బుద్ధిశుద్ధి'

లోక్‌సభలో ప్రశ్న: పెద్దగా జరగలేదని చవాన్ సంతృప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 7: యుద్ధంలో ఖైదీలుగా పట్టుకొన్న భారతీయులకు చైనా జరిపిన "బుద్ధిశుద్ధి" లోతుల దాకాపోలేదని సైపైనే జరిగిందని, ఈ విషయంలో తనకు సంతృప్తి కల్గిందని నేడు లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ విశదం చేశారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పాచ్. వి. కామత్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ భారత యుద్ధఖైదీలకు "బుద్ధిశుద్ధి" చేయడానికి చైనా ప్రయత్నం చేసిందని, వారు తిరిగి భారతదేశానికి తిరిగివచ్చిన అనంతరం ఈ బుద్ధి శుద్ధి ఎంతలోతుగా సాగింది తెల్పడానికి కొన్ని విద్యా సంబంధమైన కోర్సులు అమలు జరుపబడినాయని శ్రీ చవాన్ తెలియజేశారు.

అంతర్రాష్ట్రీయ బస్సు రూట్లు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, డిశం 7: ఈ క్రింద పేర్కొనబడిన అంతరరాష్ట్ర మార్గాలను ఆరంభించవలసిందని, ఉదహరించబడిన సంఖ్యమేరకు పర్మిట్లు జారీచేయవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర రవాణా సంస్థను ఆదేశించింది.

(1) గుంతకల్లు—బళ్లారి (2): (2)కలమచేరు — కోలారు (1): (3) పుంగనూరు—శ్రీనివాసపూర్ (వయా) సోమయాజులపల్లి (1), (4) హిందూపూర్--బాగేపల్లి (1).

ఆంధ్రప్రదేశ్ మైసూర్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి ఈ ఆదేశాలు జారీచేయబడినాయి.

ఉపరాష్ట్రపతికి పోప్ సందేశం

న్యూఢిల్లీ, డిశంబర్ 7: భారతదేశంలో తన యాత్రమ "పరిచిపోలేని, మరుపునకు రాని" యాత్రగా పోప్ పాల్ అభివర్ణించారు.

ఉప రాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్‌కు పంపిన ఒక సందేశంలో పోప్ పాల్ ఈ విషయాన్ని పేర్కొన్నారు.

6 సహకార నూలుమిల్లులు

స్థాపించ దలచినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిశం 7: రాష్ట్రప్రభుత్వము తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో 6 సహకార నూలుమిల్లులను స్థాపించదలచిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో శ్రీ ఎమ్. వేమయ్యకు సమాధానంగా చెప్పారు.

"6 మిల్లులలోను 4 మిల్లులకు లైసెన్సులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడమైనది. కేంద్రప్రభుత్వము లైసెన్సులు మంజూరు చేసిన తరువాత ఆ మిల్లులకుగాను ప్రభుత్వము పెట్టుబడిచేసే వాటాధనము విషయము పరిశీలించబడుతుంది." అని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీకి యిచ్చిన లైసెన్సుమేరకు ఆ ఫ్యాక్టరీ రోజుకు 1000 టన్నుల చక్కెరను ఉత్పత్తి చేసే స్థోమత కలదని, కాని 1963-64 లో 164 రోజులు మాత్రమే పనిచేసినదనీ, రోజుకు 768 టన్నుల చొప్పున మాత్రమే ఉత్పత్తి చేసినదనీ. చిత్తూరు జిల్లాలో ఒక సహకార చక్కెర ఫ్యాక్టరీని ప్రారంభించే ప్రతిపాదన వున్నదని ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బర్మా భారతీయుల నగలు; నగదు

ఇంకా మంతనాలు సాగుతున్నట్లు దినేశ్ సింగ్

న్యూఢిల్లీ, డిశంబరు 7: భారతదేశం తిరిగివచ్చిన బర్మా భారతీయులు వస్తూవస్తూ బర్మా ప్రభుత్వం వద్ద "న్యాసం" వుంచిన నగలు, నగదు సమస్యపై ఇంకా మంతనాలు సాగుతూనే వున్నాయని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు లోక్‌సభకు తెలియచేశారు.

బర్మాలో జాతీయం కార్యక్రమం క్రిందకు వచ్చిన భారతీయుల ఆస్తులకు పరిహారం సమస్యను బర్మా ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తూనే వున్నదని, ఈ పరిహారం విషయమై ఆ ప్రభుత్వం ఒక ప్రాతిపదికమాత్రాలను ప్రకటించిన అనంతర ఆ పరిహారం తగినట్లు వున్నదా, లేదా అన్న సమస్యపైగూడా మంతనాలు జరుపవచ్చునని శ్రీ సింగ్ అన్నారు.

1964 జనవరి 1, నవంబరు 11 తారీఖులమధ్య నడిచిన కాలంలో మొత్తం 55240 మంది భారతీయులు బర్మానుంచి భారత్‌కు చేరుకున్నారని ఆయన చెప్పారు.

బలహీనదేశాల భద్రత: అణ్వస్త్రాలుకలవారి బాధ్యత

నాగపూరు నగరపాలకసంఘ శతవార్షికోత్సవంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

నాగపూర్, డిసెంబరు 7:

ఈ నాడు అణ్వాయుధాలు ఉన్న దేశాలన్నీ బలహీన దేశాలకు రక్షకులుగా మారి, ప్రపంచాన్ని అందరూ భద్రంగా జీవించటానికి తగిన ప్రదేశంగాచేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు.

ప్రపంచ శాంతిసాధనకు ప్రథమ సోపానంగా సర్వదేశాలూ అణ్వాయుధ పాటవపరీక్షల పరిమిత నిషేధపు ఒప్పందంపై సంతకాలుచేసి దాన్ని సార్వజనీనంచేయాలని శ్రీ రాధాకృష్ణన్ కోరారు.

నాగపూర్ నగరపాలకసంఘం శతవార్షికోత్సవాలకు నేటి ఉదయం రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరిపారు. రమ్యంగా అలంకృతమైన చిట్నీస్‌పార్క్ స్టేడియంలో జరిగిన ఈ ఉత్సవానికి మహారాష్ట్ర గవర్నరు పి. వి. చెరియన్, ముఖ్యమంత్రి వి. పి. నాయక్, ఇతర మంత్రులు, శాసనసభ్యులు ఎందరో విచ్చేశారు. స్టేడియం వెలుపలే దాదాపు లక్షమంది జనంచేరి రాష్ట్రపతి అరుదెంచినప్పుడు లేచి విలబడి జయజయధ్వానాలు చేశారు.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో ప్రజలను ఒకరినొకరు ఆర్థికంగా, రాజకీయంగా, మత విషయంగా దోపిడిచేసేపద్ధతి నిర్మూలనం కావాలన్నారు. ఈ దోపిడి విధానం వున్నంత కాలం, ధనికదిర్నిక వ్యత్యాసాలు ఉన్నంత కాలం దేశదేశాలమధ్య సంఘర్షణలు తప్పవన్నారు.

పలు సంవత్సరాలుగా పొట్లాడుకొంటున్న దేశాలు ఇప్పుడు కలిసిపోతున్నాయి. అట్టి సంఘటనలు జరిగింది, జరుగుతున్నది. అటు రష్యాలోనూ, ఇటు అమెరికాలోనూ అది జరిగింది. ఒకవిధంగా ఇది ప్రపంచశాంతిని సాధించే ప్రయత్నం. ఈనాడు కావలసింది ప్రపంచ ప్రభుత్వం. ప్రపంచవ్యవస్థ. దానికై అందరూ కలిసిమెలిసి కృషిచేయాలి. అణ్వాయుధాలుగల దేశాలన్నీ తమ ఆయుధాలను ప్రపంచ ప్రభుత్వ అధీనంచేసి, దేశదేశాలమధ్య ఇతోధిక సఖ్యతాసాధనకు కృషిచేయాలి.

భారతదేశానికి సంబంధించినంతవరకూ, మనం విశ్వప్రపంచానయ సాధనకు కృషిచేస్తున్నాము. ఎల్లకాలం మనదేశం ఉపగ్రహరాజ్యంగా ఉండజాలదు. ఒకదేశానికి ఇంకోదేశం చేందుకుమీలుగా ఇటువంటి ఆణుబాయిసీ సంఘాలనే స్థానికంగా 10-15 మంది సభ్యులతో ఏర్పాటుచెయ్యాలని, 25 వేలు, అంతకుమించిన జనాభాగల అన్ని పట్టణాలలోను ఇటువంటి సంఘాలు ఏర్పాటుకావాలని కేంద్రం రాష్ట్రాలను అభ్యర్థించింది.

ఈ సంఘాలలో వాడకందార్లు, ప్రజాసేవకులు, వర్తకుల ప్రతినిధులు, సహకారసంఘాల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

మవుతాయి.

యావత్ప్రపంచంద్వస్థ్యాన్ కోరిక ప్రయోజనాలనే నగరపాలన సందర్భంగామాకోరుకోవాలి. నగరంలోని వనకల్పజల శ్రేయస్సును కాపాడటం పాలకసంఘాల కర్తవ్యం. అల్పమైన భేదాలను విస్మరించి, విస్పష్టీకర్తంగా, ఐకమత్యంగా అంతా కృషిచేస్తేనే జాతి అభ్యుదయం చెందుతుంది.

తొలుత మేయరు బి. ఎ. మాల్వే రాష్ట్రపతికి స్వాగతం చెప్పి, పౌరసన్మానపత్రం సమర్పించారు.

వస్త్రాల అమ్మకంపై అణుమాయిషీ

రాష్ట్రాలలో సంఘాలు ఏర్పాటు

మద్రాసు, డిసెంబర్ 7: కంట్రోలు చేయబడిన, కంట్రోలు చేయకపోయిన వస్త్రాల అమ్మకం, వ్యవహారాలను వాడకందార్ల యోగక్షేమాలదృష్ట్యా అణుమాయిషీ చేస్తూ వుండేందుకుగాను ఒక కేంద్ర అణుమాయిషీసంఘం ఏర్పాటుచేయబడింది.

కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. రామస్వామి దీనికి అధ్యక్షులు. పరస్పరమైన ధరలకు అన్నిరకాల వస్త్రాలు అమ్మబడేట్లు చూచేందుకుగాను ఈ సంఘం సిఫార్సులు చేస్తూవుంటుంది.

రాష్ట్రాలలోగూడా వాడకందార్ల యోగక్షేమాలనుగూర్చి పట్టించుకుని వ్యవహరించేందుకుమీలుగా ఇటువంటి అణుమాయిషీ సంఘాలనే స్థానికంగా 10-15 మంది సభ్యులతో ఏర్పాటుచెయ్యాలని, 25 వేలు, అంతకుమించిన జనాభాగల అన్ని పట్టణాలలోను ఇటువంటి సంఘాలు ఏర్పాటుకావాలని కేంద్రం రాష్ట్రాలను అభ్యర్థించింది.

ఈ సంఘాలలో వాడకందార్లు, ప్రజాసేవకులు, వర్తకుల ప్రతినిధులు, సహకారసంఘాల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

చిన్న మొత్తాల పొదుపులు

పెద్ద పెట్టుబడిగా పెరుగుటకు

బ్యాంక్ ఆఫ్ బరోడాలో పెట్టండి

సేవింగ్స్ అక్కౌంటుల మీద 3% వడ్డీ (నూటికి రు. 3 లు)

ఫిక్సెడ్ డిపాజిట్‌ల మీద కాలపరిమితినిబట్టి 6½% వడ్డీ (నూటికి రు. 6.50 లు)

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్‌లో సేవింగ్స్ అక్కౌంట్ ప్రారంభించి మీకు అత్యవసరమైన వస్తువులకు సొమ్ము అదా చేసుకొనే అవకాశం పొందడానికి ఒకే ఒక్క రూపాయి చాలు. దీంతో బాటే మా సేవింగ్స్ అక్కౌంటు కల్గించే ఇతర సౌకర్యాలన్నీ పొందగలరు....నూటికి రూ 3 లు వడ్డీ....సంవత్సరంలో 104 పర్యాయాలు డబ్బు తీసుకోవచ్చు....అల్లా తీసుకొనే డబ్బుకు పరిమితి లేదు....ముందు సూచన అవసరం లేదు! ఈ సౌకర్యాలన్నీ 14 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరూ పొందగలరు! బరోడా బ్యాంక్ ఫిక్సెడ్ డెపాజిట్ మొత్తాలమీద మీరు నిరంతర ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. ఇది 1 మొదలు 9 సంవత్సరాల కాలపరిమితికే అనుమతింపబడును. సాలీనా వడ్డీ రెండు దఫాలు చెల్లింపబడును-జూన్ 30 మరియు డిసెంబరు 31 తేదీలలో. 9 సంవత్సరాలకు, దానికి పైబడిన ఫిక్సెడ్ డెపాజిట్‌ల మీద వడ్డీ అధికము. సాలీనా నూటికి రూ 6.50 లు

సొమ్ము బదలాయింపులు ఉచితము: ఇండియాలో బరోడా బ్యాంక్ నుండి మీ అక్కౌంట్ సొమ్మును అక్కౌంటుగల మరో వ్యక్తికి బదలాయింప దలచుకుంటే ఏ ఆదనపు ఛార్జీలు రుసుములు లేకుండా రోజుకు ఒక్కసారి పెద్ద బ్రాంచీలో 10,000 రూ.లు, చిన్న బ్రాంచీలో 2,000 రూ.లు వరకు బదలాయించవచ్చు.
మా బ్రాంచీలు ఉన్నచోట్ల చెక్కులు, డివిడెండు వారంట్లు, హుండీలు తదితరములు మా ఖాతాదారులకు ఉచితముగా వసూలు చేయబడును.

పూర్తి వివరాలకు మీ దగ్గరి బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ వారి బ్రాంచీలో అడగండి

నేను అందజేసే అన్ని సౌకర్యములను గురించిన 'మీ సేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము: 1908) హెడ్ ఆఫీస్: బరోడా ▫ బ్రాంచీలు: ఇండియాలో 210 పైన బ్రాంచీలుగా

'న్యూస్‌ప్రింట్ కోటా పెంచరు'

విదేశీద్రవ్యం కొరత కారణం

న్యూఢిల్లీ, డిశంబరు 7 : న్యూస్‌ప్రింటు కేటాయింపును ఏటా పదిశాతం పెంచింపటానికి ప్రభుత్వం చేసుకొన్న కార్యక్రమాన్ని విదేశీద్రవ్యపు చిక్కులవల్ల ఆచరణలో పెట లేకపోయినట్లు నేడు లోక్‌సభలో సమాచార, ప్రచారశాఖల ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ తెలియజేశారు.

న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి ప్రభుత్వం మూడు ప్రయివేటు ఫ్యాక్టరీలకు లైసెన్సులు యిచ్చిందని, కాని ఒక్కటీ కూడా ఏటు వంటి అభివృద్ధిని చూపించలేదని ఆయన సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా తెలియచేశారు. వీటిలో ఒక ఫ్యాక్టరీ 30,000 టన్నుల న్యూస్ ప్రింటు ఉత్పత్తికి లక్ష్యం చేసుకున్నదని, కాని 25,000 టన్నులను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈ ఫ్యాక్టరీకి అదనపు యంత్ర సామగ్రి సరఫరా చేయబడుతున్నదనీ, ఉత్పత్తి పెరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు.

ఇంగ్లీషు వార్తాపత్రికలకు ఎక్కువ న్యూస్‌ప్రింటు కేటాయింపబడుతున్నదనే ఆరోపణకు సమాధానమిస్తూ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ సర్క్యులేషన్‌బట్టి వార్తాపత్రికలకు న్యూస్ ప్రింటు కేటాయింపబడుతున్నదని చెప్పారు.

డా॥ రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవం

విజయవాడ సభలో జోహార్లు

విజయవాడ, డిశంబర్ 3 : డాక్టర్ రాజేంద్రప్రసాద్ 80 వ జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడ పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఆంధ్రరత్న భవనంలోని భావనారాయణ హాలులో జరిగింది.

సభకు సిటీ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ షేక్‌పండు సాహెబ్ అధ్యక్షత వహించారు.

శ్రీ వల్లెల శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ రాజేంద్రబాబు అజాతశత్రువని, భారత రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షుడుగా ఆయన నవ భారత రాజ్యాంగ స్రష్ట అని ప్రస్తుతించారు.

స్థితులు రాయని రాములు, గుడివాడ పేరాజు, వెన్నపాటి శేషగిరిరావు, శికాకొల్లి వెంకటేశ్వర్లు, తుర్లపాటి కుటుంబరావు, వెలగా వెంకటప్పయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ రాజేంద్రబాబు స్వతంత్ర భారత్ రిపబ్లిక్ తొలి అధ్యక్షుడుగా చేసిన సేవలను ప్రస్తుతించారు. శ్రీ కోటి సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

ఈ నెల 3 వ తేదీన శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి లండన్‌లో బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ ఇంట విందు ముగిశాక వీడ్కోలు తీసుకుంటున్న సమయంలో ఆయనతో శ్రీ విల్సన్ (ఎడమ) ఆప్యాయంగా కరచాలనంచేస్తున్న దృశ్యం. (యు. పి. ఐ.)

వర్షబాధితులకు 10 వేలు సహాయం

ప్రధాని సహాయనిధినుండి

మద్రాసు, డిశంబరు 7 : ఇటీవలి వర్షాల వల్ల నష్టపడినవారి సహాయార్థం ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ 'సహాయనిధి' నుండి రు 10 వేలు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంకు పంపారు.

ఈ మొత్తం మేయర్‌కు అందజేయబడుతుంది. మద్రాసు మాజీమేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తి విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రధానమంత్రిపై మొత్తమును పంపారు.

ట్రేడ్‌యూనియన్ల బిల్లు; లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబర్ 7 : భారత్ ట్రేడ్ యూనియన్ల (సవరణ)బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది. రాజ్యసభ ఇతఃపూర్వమే దీనిని ఆమోదించింది.

బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ కార్మిక సంక్షేమ రాజకీయపక్షాలు పలుకుపడి కల్గివుండటం తనకు సమ్మతం కాదని శ్రీ సంజీవయ్య విశదంచేశారు.

భూటాన్ ఉద్యోగుల ఆరోపణల ఖండన

ఆంతరంగిక వ్యవహారాలలో ఎన్నడూ జోక్యం చేసుకోలేదని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 7 : భారతదేశం ఎన్నడు గానీ భూటాన్లో ఒక వర్గానికి వ్యతిరేకంగా మరొక వర్గానికి మద్దతు ఇచ్చిందనేది శుద్ధ అబద్ధమనీ, దురుద్దేశంతో కూడుకొన్నట్టిదనీ విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

దేశంనుంచి పారిపోయి భూటాన్ ఉద్యోగులు విన్నవించిన ప్రకటనలోని ఆరోపణలను ఆ ప్రతినిధి ఖండించారు. భూటాన్ ఆంతరంగిక వ్యవహారాలలో భారతదేశం కలుగచేసుకోవటమనేది 'పూర్తిగా అసత్యం. అక్కడ ఇటీవలి పరిణామాలు ఆంతరంగికమైనవి. రాజు తమకు ఉచితమనితోచిన రీతిని వ్యవహరిస్తున్నారు.

భూటాన్ ఉద్యోగుల ప్రకటన గురించి పూర్తి నివేదికను పంపవలసిందిగా నేపాల్‌లోని మన రాయబారిని కోరాము. అని ఆ ప్రతినిధి అన్నారు.

నేపాల్ వైఖరి

నేపాల్‌లో ఆశ్రయం కోరిన భూటాన్ ఉద్యోగులు అయిదుగురు శాంతియుతంగా జీవించుతామని తెలియచేసినట్లు నేపాల్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

ఇతరదేశాం ఆంతరంగిక వ్యవహారాలతో నేపాలుకు ఏమీ సంబంధంలేదన్నారు. భారత్, సిక్కిం, నేపాల్, భూటాన్ పౌరులు ఒకదేశం నుంచి ఇంకో దేశానికి రాకపోకలు సాగించటంపై విధినిషేధాలేమీ లేవని కూడా ఆయన అన్నారు.

భూటాన్ ఉద్యోగులు బ్రిగేడిర్ తాంగ్‌పే కర్నల్ పెంజిరిన్‌సింగ్ కమీషనర్‌లా జేరింగ్, సబ్ డివిజనల్ ఆఫీసరు షుట్సాలింగ్. ఫారెస్టు రేంజర్‌నాడో రింపూ నేడు పత్రికలవారితో గోష్ఠి జరుపుతూ కొన్ని భారతీయపత్రికలలో పడినవ్యతిరేకం భూటాన్ రాజు కనుక తమను స్వదేశంరావలసిందని కోరితే ఆ విషయమై గట్టిగా ఆలోచిస్తామన్నారు.

కొన్నివర్గాలకు జవాబుగా తమకు వైవాహికసంబంధాలన్ని ఏమీలేదనీ, ఇక్కడి వైవాహాయ బారిగానీ, మరే ఇరదేశ ప్రతినిధినిగానీ తాము కలుసుకోదలచలేదనీ వారన్నారు:

తాము ఎడ్లబండిలో ప్రయాణించి నేపాలుచేరామనీ, పగటిపూటకూడా భారతీయ ఉద్యోగులు తమని ఎవరు ఏమిటని ఎక్కడా అడగలేదనీ వారు చెప్పారు.

భూటాన్‌లో ఇప్పుడు ఎడముఖం పెడముఖం అయిన వాంగ్చుక్, దోర్జివంశాల మధ్య రాజీ కుదర్చవలసిందిగా బ్రిటన్‌ను భారతప్రభుత్వం కోరాలని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అన్నారు. హిమాలయ రాజ్యాలతో బ్రిటనుకు ప్రత్యేక బాంధవ్యం వున్నది. కాబట్టి తామీ సూచన చేస్తున్నామన్నారు. భూటాన్‌పట్ల తనకుగల కర్తవ్యాన్ని భారత్ పూర్తిగా నిర్లక్ష్యం చేయటమే అక్కడి ప్రస్తుత పరిస్థితికి కారణమన్నారు.

నెల్లూరుజిల్లాలో 4 కొత్త కాలేజీలు

స్థాపనకు ప్రభుత్వం సహాయం చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 7 : నెల్లూరుజిల్లాలో-గూడూరు, విడవలూరు, కందుకూరు, వాకాడులలో-నూతనంగా 4 ఆర్ట్సు-సైన్సు కళాశాలలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్రప్రభుత్వము సహాయపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

నెల్లూరుజిల్లాకు చెందిన శాసనసభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షునితో కూడిన రాయబార వర్గానికి ముఖ్యమంత్రి పై విధమైన హామీ నిచ్చినట్లు తెలుస్తున్నది.

వచ్చే విద్యాసంవత్సరంనుండి యీనాలుగు కళాశాలలు ప్రారంభించ బడవచ్చునని తెలుస్తున్నది.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యిలా చెప్పారు: "గూడూరులో ప్రారంభించదలచిన కళాశాలకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా యివ్వాలని, గూడూరు పౌరులు రు 4 లక్షలు విరాళంగా యివ్వాలని ముఖ్యమంత్రి ఒక షరతుపెట్టారు. అదే విధంగా కొవ్వూరు తాలూకా విడవలూరు గ్రామంలో కళాశాల స్థాపనకుగాను అవసరమైన స్థలాన్ని ఉచితంగా సేకరించమని, భవనాల నిర్మాణానికి గాను శ్రీ పాన్నలూరు రామచంద్రారెడ్డి విరాళంగా యిస్తామన్నారు 2 లక్షలకు తోడుగా నిధులను స్థానిక దాతలనుండి సేకరించమని రాయబార వర్గం వారిని ముఖ్యమంత్రి కోరారు. వాకాడులో కొత్తగా ప్రైవేటు కళాశాల స్థాపనకు అనుమతిని మాత్రము ప్రభుత్వము మంజూరు చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. వాకాడులో కాలేజి స్థాపనకు ప్రభుత్వము ఏలాంటి ఆర్థిక సహాయము చేయలేక పోవచ్చని, ఆంధ్ర లూథర్న్ చర్చి మిషన్‌నుండే అవసరమైన సహాయమంతా పొందవలసి వుంటుందని ఆయన స్పష్టంగా చెప్పారు."

రాయబారవర్గంలో శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, సి. సిద్ధయ్యనాయుడు, డి. వి. రమణారెడ్డి, కోడూరు శ్రీనివాసులురెడ్డి చంద్రశేఖరరెడ్డి గార్లున్నారు.

వెనుకబడిన దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరుతాలూకాల ప్రజలకు విద్యావసతులు కల్పించేందుకు వీలుగా కందుకూరులో ఒక ఆర్ట్సు కళాశాల స్థాపనకు కృషి చేయవలసిందిగా రాయబారవర్గం వారికి ముఖ్యమంత్రి సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది.

వొళ్లునొప్పినుంచి రూడియైన నివారణ, పొందండి

అనాసిన్ బాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూడిక గలదు.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును సడలించును.
- అనాసిన్ ఆలుబులు మరియు ఇన్‌ఫ్లుయంజా వల్ల కలిగే జ్వరమును తగ్గించును.
- అనాసిన్ తదుపరి నొప్పిని అనుసరించే అలసటను నీరసమును తొలగించును.

అనాసిన్

బాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

Registered Users: GEOFFREY MANNERS & CO. LTD. 2 బిళ్లలు 13 న.పై. మాత్రమే



బిన్‌టెక్స్ చేనేత బట్టలు విశిష్టతకు బిన్నీ సాంప్రదాయాన్ని అనుసరించి ఉంటాయి

బిన్నీ - జాతీయ జీవితంలో

ప్రతి సవంత్సరము బిన్నీ సంఘము ఈ క్రింది 8½ కోట్ల మీటర్లకు పైబడిన బట్టను ఉత్పత్తిచేసి అమ్ముతుంది	
మూల పట్టి గుడ్డ మరియు పాప్లిన్	పేపెలిన్ గ్రా డెల్లా ఆస్ట్రా మూలెల్లా పాలిస్టర్ విక్‌ట్రా మరియు పనారి
మూల నూలు గుడ్డ	బాడ్‌సర్ ఆటిన్ డ్రిల్ Q551 మరియు గే కాలన్ గాలిన్ B275 డ్రిల్లు మిడియమ్ ట్విల్ జాతి ఉన్నూరులు మరియు టొరెసా
మడతలు పడగల బట్టి మరియు నూలు గుడ్డ	వియసా హనవా అల్‌రిన్ పెర్మెనెంటి మరియు పెరీగ్రీ
బ్లీచిన్ (డ్రాప్) బట్టలు	వన్టైర్
ఊలు/నూలు	కాట్సన్వాల్ & ఆ గోలా
పెరిటిన్/నూలు	మారల్‌బరో సూటింగు
పెరిటిన్/ఊలు	వార్సిటీ నూలు గుడ్డ
పెరిటిన్/రాయన్	బిన్‌టెక్స్ బి
అత్యుత్తమైన శిల్పాలు	జాకెట్ లిపాసి మెర్సరైజ్ శిల్పాలు మరియు సౌనాటా షాట్ శిల్పాలు పీలు ఎర్డింగులు సూటింగుల దోవతులు మరియు ఆ గమ్యములు
ఇస్త్రీ అవసరము లేని బట్టి	దుప్పట్లు పెర్సి బెడ్‌షీట్స్ వాక్‌రాక్ బెడింగ్ మరియు పిల్లోకేసులు
పాదాలకు ఉపయోగానికి లు	తెలుపు చేయబడిన రంగువెయబడిన కాక్ డ్రిల్లులు డ్యాక్లర్ మరియు జాతి పరింగులు కేంబ్రిక్ బెడ్‌షీట్ కాట్ సూపా H9 దుప్పట్లు మరియు కర్టాన్లు
బిన్‌టెక్స్ చేనేత బట్టలు	పరి గుడ్డ సూటింగులు పీలు ఉ గీడ ప్లస్ శిల్పాలు తువ్వాళ్లు స్ట్రాక్ దుప్పట్లు పట్టు గ్ పాప్లిన్‌లు గుడ్డలు బాటిక్ బుటా కేంబ్రిక్ బెడ్‌షీట్ మరియు ఎన్నో ఇతర రకాలు

BINNY'S FABRICS
BINNY & CO. LIMITED, MADRAS

అనుమతింపబడి ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను కంట్రోలుధరలకు కొనండి

గమనిక: జాగ్రత్తగా ఉతకటం బట్టకున్న రంగుకు రక్ష - బట్టలను ఉడకపెట్టవద్దు - రెంటికి అపాయము

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్ ది బెంగుళూరు వుల్లెన్ కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లి బిన్నీ & కంపెనీ లిమిటెడ్ మద్రాసు వారి అంగసంస్థలు

బిన్నీ— బట్టలకు పెట్టినది పేరు



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras 1 Editor S Sambhu Prasad, Phone Madras 29766, 29767 & 21747 Hyderabad 42703